JANASAMAYAM FORTNIGHTLY

TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక,రాజకీయ పక్షపత్రిక

సంపుటి:1 సంచిక:6 1-15 జులై 2026 ఎడిటర్: వి. యాదమ్మ పేజీలు:52 వెల:20/-

## 2034 వరకు అధికారం మాదే...!

## ఎవరు అడ్డుపడ్డా మూసిలో తొక్కుతాం













# ఇందిరమ్మ రాజ్యం ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత




## రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖలమంత్రి జూపల్లి కృష్ణారావు

గద్వాల,(జనసమయం ప్రతినిధి): ఇందిరమ్మ రాజ్యమే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి అధికారులు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖలమంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గద్వాలఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మంత్రి మహిళా, శిశు, దివ్యాంగులసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది మంది దివ్యాంగులకు త్రిచిక్రవాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రసంగిస్తూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రజలు తమ సమస్యలపరిష్కారానికి అధికారులచుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసినా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు సేవకులుగా ఉండి పని చేస్తేనే ప్రజా పాలనకు సార్థకత ఉంటుందన్నారు. ఏ స్థాయి వ్యక్తులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినా వారిని గౌరవప్రదంగా ఆహ్వానించి, సావధానంగా వారు చెప్పేది విని వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుంచి ప్రజలకు కమ్యూనికేషన్ పెరిగేందుకు హెల్ప్ డెస్క్ మాదిరి రెండు ఫోన్ నెంబర్స్ కేటాయించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలవారీగా సంబంధిత అధికారులు తమ పనితీరును, చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా పరిష్కరించి సంబంధిత ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఈ సీజన్లో ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్లస్టర్ల వారీగా ఏఈవోలు తమ పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు రైతులఫోన్ నెంబర్లతో వాట్సఅప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగ విశేషాలను షేర్ చేయాలన్నారు. జోగులాంబ గద్వాలజిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని మల్లమ్మ కుంట రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగైదు టీఎంసీలకు, నెట్టెంపాడు ఎత్తిపోతలపథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అమృత్ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన తాగునీటి పనులను సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు. జోగులాంబ గద్వాలజిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలనివారణకు మహిళ, రైతు సంఘాలను భాగస్వాములను చేస్తూ ప్రజలకు అవగాహన కలిగేలా సాంస్కృతిక శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడమే కాక అక్కడ సిబ్బంది మెరుగైన పని తీరు కనబరిచేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాలను నిర్వహించి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను ఇప్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తున్నా మన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్లు హనుమంతు, దొడ్డప్ప, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037

సంపుటి : 01 సంచిక : 06 1-15 జులై 2026 పేజీలు : 52 వెల : 20/-

## లోపల పేజీలో....


| | |
|---|---|
| విద్యార్థులకు తీపి కబురు | 10 |
| తెలంగాణ తదుపరి | 11 |
| బోనాలు | 14 |
| పాత గోల్డ్ | 15 |
| వాట్సాప్ | 17 |
| అదిరిపోయే ఊటీ | 19 |
| అమర్‌నాథ్‌యాత్ర | 22 |
| జీవితాగ్నిలో | 26 |
| బోనం అంటే | 33 |
| రాజ్యాంగం | 39-42 |
| సాహిత్యం | 44 |
| ఆరోగ్యం | 46 |
| క్రీడలు | 48 |
| సినిమా | 49 |


Editor, Publisher & Owned By :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana-509380

Editor :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana -509380
Cell : 9381205266
email : janasamayam@gmail.com

Printer : **VARDA YADAIAH**
Printed at : Mythri Art Printers,
Shop No. 10, Dcc Bank Complex,
Mahabubnagar,Telangana-509001.

Place of Publication **V.YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal, Wanaparthy Dist.
Telangana -509380
Cell : 9381205266

*Ads Manging Director*
Panditi Prudhvi Kumar Reddy
Cell : 8977022449

## సంపాదకీయం

# రైతులు ఆరు తడి పంటలను సాగుచేయాలి

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం వల్ల ప్రస్తుత నైరుతి రుతుపవణాల సీజన్‌లో సాదారణంకంటే తక్కువ వర్షపాతం నమోదైయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఈ యేడాది చివరకు సూపర్ ఎల్‌నినోగా మారే ప్రమాదం 63శాతం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. జూన్ ప్రారంభంలోనే రుతుపవణాలు ప్రవేశించినప్పటికి ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తరించడానికి పదిహేను రోజుల సుదీర్ఘ సమయం పట్టింది. జూన్‌చివరినాటికి తెలంగాణలో సాదారణంకంటే దాదాపు ముప్పై రెండు శాతం మేర వర్షపాతంలోటు నమోదైంది. ఈ కారణంగా దక్షణ తెలంగాణ పరిధిలో ఉన్న జిల్లాలు తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి,మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో రుతుపవణాలు ఆలస్యం అవ్వడం వలన జూన్ నెలలో విత్తనాలు వేయ్యడం భాగా వెనుకబడింది. అందుకే రైతులు ప్రత్యామ్నాయా పంటలు వెసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు,ప్రభుత్వం చెబుతుంది. కేంద్ర ప్రభుత్వం కూడా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొనే పన్నెండు రాష్ట్రాలలో తెలంగాణను కూడా ఒకటిగా గుర్తించింది. అందుకే ప్రత్యామ్నాయా పంటలు సాగు చేయాలని వరి పంటకు బదులుగా తక్కువ నీటి పండే పంటలైన పత్తి,సోయాబీన్,నూనె గింజలు, పప్పుదాన్యాలను సాగు చేయాలని కోరుతున్నారు. రైతులు కూడా పంటలను మార్పు చేసుకొని సాగు చేయాలి.

V. Yadamma

– ఎడిటర్

# కెసిఆర్ కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించారు

## సీఎం రేవంత్ రెడ్డి



పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. నల్గొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే పదవులు అనుభవించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 నెలల్లోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చి, రూ. 1.56 లక్షల కోట్ల రైతు రుణాలను అందించి సరికొత్త చరిత్ర సృష్టించిందని చెప్పుకొచ్చారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. పదేళ్ల పాటు అధికార పదవులు అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వందలాది మంది అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని విమర్శించారు. నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం.. స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఈ కామెట్లు చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, ఫోన్ ట్యాపింగ్ అక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ విజయాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే.. వాళ్లకు కడుపు మంట! పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఫామ్‌హౌస్‌లు కట్టుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప.. పేదవాడికి సొంత ఇల్లు కట్టించాలనే ఆలోచన చేయలేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. "ఈరోజు గ్రామగ్రామాన అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు కడుపు మండుతోంది" అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ. 1.56 లక్షల కోట్లు జమ చేశామని, ఏడాదికి రూ. 16 వేల కోట్లు ఖర్చు చేస్తూ పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని వివరించారు. కేంద్రం నుంచి యూరియా సరఫరాలో సహాయ నిరాకరణ ఎదురైనా.. తాము కష్టపడి తెప్పించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. అందుకే నేడు ధాన్యపు దిగుబడిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని గర్వంగా ప్రకటించారు.

**30 నెలల్లో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..**

యువతకు ఉపాధి కల్పనలో తమ ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించిందని సీఎం తెలిపారు. కేవలం 30 నెలల స్వల్ప వ్యవధిలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టామని, తాము చూపిన ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ జనగణనతో పాటు కులగణన చేయడానికి అంగీకరించిందని గుర్తు చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో నల్గొండ జిల్లా పోషించిన పాత్ర అద్వితీయమైనదన్న సీఎం.. నాడు కొండా లక్ష్మణ్ బాపూజీ లాగే, మలిదశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి

వెంకట్‌రెడ్డి అని కొనియాడారు. కేసీఆర్ నేతలు కేవలం ప్రచారానికే పరిమితం అయ్యారని.. ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి వంటి అమరవీరుల త్యాగాలను బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుందని మండిపడ్డారు.

**ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన ఆగేదే లేదు!**

నల్గొండ జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిన మూసీ నది కాలుష్యాన్ని తుడిచి పెట్టడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీని శుద్ధి చేసి ఇక్కడి ప్రజలకు మేలు చేస్తుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు రాజకీయం కోసం దాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళన ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వంలో ఫామ్‌హౌస్‌లలో మెషిన్లు పెట్టుకుని భార్యాభర్తల ఫోన్లు కూడా దొంగచాటుగా విన్నారు. ఆ పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలని కొందరు తిరుగుతున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలి మూలన పడిందని, వైఎస్సార్ హయాంలో ప్రారంభమైన ఎస్ఎల్‌బీసీని కేసీఆర్ పదేళ్లు పట్టించుకోలేదని ఆరోపించారు. వచ్చే ఎన్నికల లోపే ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి నల్గొండకు నీరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, తమ రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

# క్రీడాకారులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఎదగాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ : క్రీడాకారులు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఎదగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా క్రీడా మైదానంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్ (కోచ్‌లకు) ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు అందేలా జీఓ జారీ చేయడంతో పాటు కోటి రూపాయల వరకు బీమా సదుపాయం కల్పించినందుకు గాను కృతజ్ఞతగా జిల్లా క్రీడా మైదానంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం ఆటలు మాత్రమే కాకుండా సమాజాన్ని ఏకం చేసే శక్తివంతమైన వేదిక అని అన్నారు. క్రీడల్లో ఎంపికలు ఎల్లప్పుడూ ప్రతిభ ఆధారంగానే ఉండాలని, మతం, కులం, వర్గం వంటి భేదాలకు స్థానం ఉండకూడదని స్పష్టం చేశారు. మంచి జట్టు నిర్మాణానికి సమర్థవంతమైన కెప్టెన్‌తో పాటు సరైన టీమ్ సెలెక్షన్ అవసరమని, ఆటగాళ్ల ప్రతిభను ఆధారంగా తీసుకుని ఎంపికలు జరగాలని పేర్కొన్నారు. యువత దేశం తరుపున అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే స్పోర్ట్స్ యూనివర్సిటీలు కీలకమన్నారు. రేవంత్ రెడ్డి క్రీడాకారుడిగా ఉండటంతో క్రీడల



అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారని, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అక్కడ ఉన్న క్రీడా సదుపాయాలను పరిశీలించి, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పి. వెంకటేష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెక్కరి మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్ తాహెర్, నాయకులు జాజిమొగ్గ నర్సింహులు, అబ్దుల్ హక్, డివైఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, రేవంత్, నేను కలిసి చరిత్ర సృష్టిస్తాం.. డీకే శివకుమార్




కన్నడ నాట ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతం అయింది. ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకే వేదికపై చేతులు కలిపారు. తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్ల ప్రారంభోత్సవంలో భాగంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు సహా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే మాట్లాడిన డీకే శివకుమార్.. తాను, చంద్రబాబు, రేవంత్ రెడ్డి ముగ్గురం కలిపి చరిత్ర సృష్టిస్తామని తేల్చి చెప్పారు.

కన్నడ నాట ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతం అయింది. ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకే వేదికపై చేతులు కలిపారు. తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్ల ప్రారంభోత్సవంలో భాగంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు సహా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే మాట్లాడిన డీకే శివకుమార్.. తాను, చంద్రబాబు, రేవంత్ రెడ్డి ముగ్గురం కలిపి చరిత్ర సృష్టిస్తామని తేల్చి చెప్పారు.తొలుత హోస్పేట్‌లోని ఐఆర్‌బీ గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా ముగ్గురు సీఎంలు, కేంద్రమంత్రితో సమావేశం అయ్యారు. ఆ తర్వాత తుంగభద్ర డ్యామ్ వద్దకు వెళ్లి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ముగ్గురు ముఖ్యమంత్రులతో కలిపి వరుసగా 17, 18, 19, 20వ క్రస్ట్ గేట్లను ప్రారంభించారు. ఆ తర్వాత గుర్తుగా ఒక శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ క్రమంలోనే డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేతులు కలిపి అభివాదం చేస్తూ గ్రూప్ ఫొటో దిగారు.

2024 వానాకాలంలో ఆగస్ట్ నెలలో వచ్చిన వరద ప్రవాహానికి తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ.. కొత్త గేట్లను అమర్చాలని సూచించింది. ఈ క్రమంలోనే రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన కన్నడ సీఎం డీకే శివకుమార్.. ముగ్గురు ముఖ్యమంత్రులం కలిసి చరిత్ర సృష్టిస్తామని తేల్చి చెప్పారు.

ఆ తర్వాత మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణాది జలవనరుల చరిత్రలో ఒక అపూర్వ ఘట్టమని అభివర్ణించారు. ఈ గేట్ల పునరుద్ధరణ పనులు కేవలం ఓ టెక్నికల్ విజయం మాత్రమే కాదని.. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక 3 రాష్ట్రాల కరువు జిల్లాల సమస్యల పరిష్కారానికి కీలక అడుగు అని పేర్కొన్నారు. ఏపీలోని కర్నూలు, అనంతపురం సీమ జిల్లాల రైతులతోపాటు..

తెలంగాణలోని పాలమూరు ప్రజల వలసల బాధలు, అక్కడి పరిస్థితులపై తనకు పూర్తిగా అవగాహన ఉందని తెలిపారు. ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలను పరిష్కరించుకోకపోవడం వల్లే విలువైన జలాలు వృథాగా సముద్రం పాలు అవుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అంతరాష్ట్ర జల వివాదాలపైనా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల మధ్య పంచాయతీలు వద్దని.. కేవలం రైతుల శ్రేయస్సు కోసం సమస్యల పరిష్కారమే కావాలని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య నీటి వివాదంలో చర్చలు ఒక కొలిక్కిరావడం శుభపరిణామం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తుంగభద్ర నదీ ఒడ్డున జరిగిన ఈ చర్చలు త్వరలోనే కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యలకు కూడా ఒక శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తాయని తాను బలంగా నమ్ముతున్నానని వెల్లడించారు. ఆ తర్వాత రైతుల హక్కుల గురించి ప్రస్తావించిన రేవంత్ రెడ్డి.. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇంకా రావడం లేదని ప్రస్తావించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద ఉన్న తెలంగాణ రైతులకు కచ్చితంగా న్యాయం కావాలని తాము కోరుతున్నామని.. ఈ విషయంలో కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాలు పక్కనబెట్టి పరస్పరం సహకారంతో ముందుకు సాగితేనే 3 రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని పిలుపునిచ్చారు.

# ప్రజా సంక్షేమమే మా ఎజెండా. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, జనసమయం ప్రతినిధి: ప్రజా సంక్షేమమే మా ఎజెండా.. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండలం లోని దాచక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలుగా అన్ని



వ్యవస్థలు ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. పేద ప్రజలకు హామీలు ఇచ్చి ఏఒక్క హామీ నిలబెట్టుకోలేదని, డబ్బాలాంటి ఇందిరమ్మ ఇండ్లు వద్దు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ప్రజలను నమ్మించి దగా చేశారని ఆయన మండిపడ్డారు. అయినా ముఖ్యమంత్రి అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాల పరిష్కారానికే ప్రజా ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రేషన్ కార్డు కలిగిన వారికి సన్నబియ్యం, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం తో పాటుగా రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత భీమా అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి కల్పననే లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, గ్రామ సర్పంచ్ శ్రీలత, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు వేముల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, లింగం నాయక్, శంకర్ నాయక్, విజయ్ నాయక్, అబ్దుల్ హక్, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ మెట్రో రైల్ కు కేంద్రం నుంచి భారీ నిధులు

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ రికవరీ నిధుల విడుదలలో కీలకమైన మొదటి అడుగు పడింది. దేశ రాజధానిలో పర్యటిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దిశగా చర్యలు చేపట్టారు. తెలంగాణకే చెందిన కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డితో కలిసి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం అయ్యారు. హైదరాబాద్ లో మెట్రో రైల్ ఫేస్ 2 విస్తరణకు సంబందించిన నిధుల గురించి చర్చించారు. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి అందాల్సిన రూ. 13,600 కోట్ల ఐఆర్ఎఫ్‌సీ రుణాన్ని త్వరితగతిన విడుదల చేయాలని కోరారు.



దీంతో పాటు ఎల్ అండ్ టీ నుంచి మెట్రో మొదటి దశ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్వీకరించేందుకు వీలుగా ఉన్న అన్ని అడ్డంకులను తొలగించడంపై చర్చించారు. హైదరాబాద్ నగర మౌలిక వసతులకు ఈ మెట్రో ప్రాజెక్టు అత్యంత విలువైందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.గత తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం సమగ్రంగా లేకపోవడం వల్లే రుణాల పంపిణీ నిలిచిపోయిందని అశ్విని వైష్ణవ్ ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వివరించారు. మెట్రో నిధుల రీపేమెంట్ విధానంలో మార్పులు చేయాలని సూచించారు. గత ప్రతిపాదనల ప్రకారం.. మెట్రో టిక్కెట్ల ప్రయాణ ఛార్జీలు, అడ్వర్టయిజ్మెంట్లు, రియల్ ఎస్టేట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని తొలుత నిర్వహణ ఖర్చులకు ఉపయోగించి, ఆ తర్వాతే రుణాన్ని చెల్లించాలని ప్రతిపాదించారు. మెట్రో రైల్ ద్వారా వచ్చే ఆదాయంలో ఐఆర్ఎఫ్‌సీ రుణాల చెల్లింపులకే మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని, ఆ తర్వాతి మొత్తాన్నే నిర్వహణ అవసరాలకు ఉపయోగించాల్సి ఉంటుందని అశ్వని వైష్ణవ్ పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా అవగాహన ఒప్పందంలోని నిబంధనలను సవరించి.. మరింత మెరుగైన రీతిలో నూతన ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో నిధుల విడుదలకు మార్గం సుగమం అయినట్లయింది. మెట్రో రెండవ దశ ప్రాజెక్టుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అత్యవసర అనుమతులను, అవసరమైన ఆర్థిక సహాయాన్ని సాధించడమే తదుపరి లక్ష్యంగా రాష్ట్ర యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా నేడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ పర్యటనలో ఫేజ్-2 అనుమతులకు అవసరమైన అన్ని పత్రాలను ఆయనకు అందజేయనున్నారు.

# విద్యార్థులకు తీపి కబురు.. ఇక స్కూళ్లలోనే ఆధార్ సేవలు..

స్కూళ్లు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల ఆధార్ కార్డుల అప్డేట్ కోసం హైదరాబాద్ జీపీవో సరికొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు నేరుగా స్కూళ్లలోనే ఆధార్ కేంద్రాలను




ఏర్పాటు చేయనున్నారు. కనీసం 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్, పేరు, ఫోన్ నంబర్ మార్పుల వంటి సేవలు అందిస్తారు. ఇందుకోసం జీపీవో అబిడ్స్ కార్యాలయాన్ని ఫోన్ నంబర్లు లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదిస్తే 15 రోజుల్లోగా క్యాంప్ ఏర్పాటు చేస్తారు. వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. చిన్నారులు ఉన్నత చదువులకు వెళ్లాలన్నా, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, రాయితీలు పొందాలన్నా ప్రస్తుతం ఆధార్ కార్డ్ అత్యంత కీలకంగా మారింది. అయితే.. చాలా మంది విద్యార్థుల ఆధార్ కార్డుల్లో తప్పులు ఉండటం, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించకపో వడంతో అడ్మిషన్ల సమయంలో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మీ–సేవ, ఆన్‌లైన్ కేంద్రాల చుట్టూ తిరుగుతూ, గంటల కొద్దీ క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వస్తోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా హైదరాబాద్ జనరల్ పోస్ట్ ఆఫీస్ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల యాజమాన్యాలు లేదా ప్రధానోపాధ్యాయులు కోరిన వెంటనే నేరుగా సదరు పాఠశాల ప్రాంగణంలోనే ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు అక్కడికక్కడే సేవలు అందించేలా కొత్త సేవలను ప్రారంభించింది. ఈ మొబైల్ ఆధార్ కేంద్రాల ద్వారా విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సేవలను తపాలా శాఖ సిబ్బంది సమకూరుస్తారు. ఐదేళ్లు, పదిహేనేళ్లు దాటిన విద్యార్థులకు తప్పనిసరి అయిన బయోమెట్రిక్ అప్‌డేట్, కొత్త ఆధార్ నమోదు, ఫొటోల మార్పిడి, పేర్లలోని తప్పుల సవరణ, తండ్రి పేరు, అడ్రస్ మార్పులు, సెల్‌ఫోన్ నంబర్ అనుసంధానం, కేవైసీ అప్‌డేట్ వంటి అన్ని సేవలను స్కూల్ ప్రాంగణంలోనే పూర్తి చేస్తారు. ఈ సేవలు లభించాలంటే సదరు పాఠశాలలో కనీసం 50 మంది విద్యార్థులు ఆధార్ సేవలు అవసరమైన వారు ఉంటే సరిపోతుందని జీపీవో అధికారులు స్పష్టం చేశారు. తమ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల్లోనే ఈ ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయాలని భావించే స్కూల్ యాజమాన్యాలు ముందుగా జీపీవో అబిడ్స్‌ను సంప్రదించి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సులభంగా సంప్రదించేందుకు వీలుగా తపాలా శాఖ ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోపు సంబంధిత పాఠశాల పరిసర ప్రాంతాల్లో తపాలా శాఖ ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో సుమారు 8 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు 25 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులకు సమయం కలిసి రావడమే కాకుండా.. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా చదువులపై పూర్తి శ్రద్ధ పెట్టే అవకాశం లభిస్తుందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ తదుపరి సీఎస్‌గా సీనియర్ ఐఏఎస్ సంజయ్ జాజు

తెలంగాణ సీఎస్ ఎంపిక ప్రక్రియపై ఉత్కంఠ వీడటం లేదు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రేసులో పలువురు సీనియర్ ఐఏఎస్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న తెలంగాణ కేడర్ ఐఏఎస్ సంజయ్ జాజును తిరిగి తమకే కేటాయించాలని ఇటీవల రేవంత్ సర్కార్ కోరగా.. తాజాగా దానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సంజయ్ జాజుకే.. తెలంగాణ సీఎస్ పగ్గాలు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ తర్వాతి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ సంజయ్ జాజును తిరిగి సొంత కేడర్‌కు పంపించాలంటూ తెలంగాణ సర్కార్ చేసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజు.. తిరిగి తెలంగాణ కేడర్‌కు రానున్నారు. దీంతో ఆయనకు తెలంగాణ సీఎస్ పదవీ బాధ్యతలు అప్పగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సర్వీసులైన 'మినిస్ట్రీ ఆఫ్ డెవలప్‌మెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్' సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ సంజయ్ జాజు విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఆయనను వెంటనే పేరెంట్ కేడర్‌కు బదిలీ చేస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ (డీఓపీటీ) డైరెక్టర్ అన్నీస్ కన్మణి జాయ్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన తెలంగాణ కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టేందుకు లైన్ క్లియర్ అయినట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన సంజయ్ జాజు పేరును తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి ఖరారు చేసినట్లు సచివాలయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు పదవీ కాలం ఈనెల 30వ తేదీతో ముగిస్తుంది. ఈ క్రమంలోనే రానున్న ఒకట్రెండు రోజుల్లోనే కొత్త సీఎస్ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు తెలంగాణ ప్రభుత్వం నుంచి వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక తెలంగాణ తదుపరి సీఎస్ పదవి కోసం పలువురు సీనియర్ అధికారుల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. సంజయ్ జాజుతో పాటు జయేశ్ రంజన్, వికాస్ రాజ్, సబ్యాసాచి ఘోష్, నవీన్ మిట్టల్ వంటి సీనియర్ల పేర్లు కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉండగా.. సంజయ్ జాజు వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చేంత వరకు ఉత్కంఠ కొనసాగనుంది. సంజయ్ జాజు 2024 ఫిబ్రవరి నుంచి కేంద్ర ప్రభుత్వంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.



# విద్యార్థులకు శుభవార్త.. వాట్సాప్‌లోనే మార్కుల మెమో.. ఫ్రెండ్లీ మస్కట్ పాలపిట్ట ప్రత్యేక ఆకర్షణ



రేవంత్ రెడ్డి సర్కార్ డిజిటల్ తెలంగాణ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. విద్యార్థులు, పేరెంట్స్‌కు మరింత సులభంగా సేవలు అందించేందుకు వాట్సాప్ ఆధారిత స్కూల్ ఎడ్యుకేషన్ సేవలను ప్రారంభించింది. వాట్సాప్ ద్వారానే ప్రోగ్రెస్ రిపోర్టులు, హాల్‌టికెట్లు, మార్కుల మెమోలు, ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్లు పొందే అవకాశం కల్పించారు. త్వరలోనే అటెండెన్స్, స్కాలర్‌షిప్‌లు, యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాల వివరాలు కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక పాలపిట్టను ప్రత్యేక డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేయడం విశేషం.తెలంగాణలో విద్యను బలోపేతం చేసేందుకు ఆ శాఖను తన వద్దే పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పాఠశాల విద్యా రంగంలో మరో కీలక సంస్కరణలు తీసుకువచ్చారు. విద్యార్థులకు మరింత వేగంగా, పారదర్శకంగా, సులభంగా సేవలను అందించేందుకు వాట్సాప్ ఆధారిత డిజిటల్ సేవలను అధికారికంగా ప్రవేశపెట్టారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి.. సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవలను ప్రారంభించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ సర్కార్.. ప్రజా సేవలను నేరుగా పౌరుల చేతుల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ పరిధిలోని మీసేవ ఈఎస్డీ విభాగం.. పాఠశాల విద్యాశాఖతో కలిసి ఈ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 లక్షల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నేరుగా వాట్సాప్ ద్వారా విద్యా శాఖకు సంబంధించిన సమాచారాన్ని పొందే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థుల ప్రగతి, పరీక్షలు, స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందనున్నాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవల ద్వారా ప్రోగ్రెస్ రిపోర్టులు, హాల్‌టికెట్లు, మార్కుల మెమోలు, పరీక్షల ఫలితాలను వేగంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదే సమయంలో వేల సంఖ్యలో ఉన్న పాత టెన్త్ క్లాస్ మెమోలు, బోనఫైడ్ సర్టిఫికెట్లు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు (టీసీలు) పొందడంతో పాటు ఎస్ఎస్‌సీ మార్కుల మెమోలో సవరణలకు కూడా వాట్సాప్‌లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో విద్యార్థులు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డబ్బు, సమయం రెండూ ఆదా కానున్నాయి. భవిష్యత్‌లో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, యూనిఫామ్‌లు, టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్ పంపిణీ సమాచారం, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ అప్లికేషన్ స్టేటస్, మధ్యాహ్న భోజన పథకం వివరాలు, గేమ్స్, ఎక్స్‌ట్రా కరికులర్ యాక్టివిటీస్ వంటి వాటి సమాచారం కూడా వాట్సాప్‌లోనే అందించే ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ డిజిటల్ సేవల్లో తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన పాలపిట్ట ను మస్కట్‌గా పరిచయం చేయడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డిజిటల్‌గా తయారు చేసిన పాలపిట్ట పాత్ర ద్వారా విద్యార్థులు, పేరెంట్స్ వీడియోల రూపంలో ప్రభుత్వ సమాచారం, విద్యా అప్‌డేట్లు మరింత సులభంగా చేరవేయనున్నారు.

# తెలంగాణకు మూడు బుల్లెట్ రైళ్లు..రాష్ట్ర ప్రగతికి గొప్ప వరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఏడు బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టుల్లో మూడింటిని తెలంగాణకు కేటాయించడం రాష్ట్ర ప్రగతికి ఒక గొప్ప వరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం పరిధిలో రూ. 87 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టే రహదారి




పనులకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి పుణె, బెంగళూరు, చెన్నై మార్గాల్లో నిర్మించే బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులకు రూ. 5 లక్షల కోట్లు ఖర్చవుతాయని, రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులను ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కేంద్రం తలపెట్టిన మొత్తం ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో ఏకంగా మూడు ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రానికి రావడం ఇక్కడి ప్రజలకు, రాష్ట్ర ఆర్థిక రంగానికి దక్కిన ఒక గొప్ప వరమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పరిధిలో కేంద్ర రోడ్డు, మౌలిక వసతుల నిధి నుంచి మంజూరైన రూ. 87 కోట్ల నిధులతో చేపట్టబోయే, ఇప్పటికే పూర్తయిన పలు రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. చెన్నై మార్గాల్లో నిర్మించతలపెట్టిన మూడు బుల్లెట్ రైళ్ల లైన్ల నిర్మాణానికి దాదాపు రూ. 5 లక్షల కోట్ల భారీ వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు, రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితమని, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమగ్ర ప్రగతి ప్రస్థానంలో రంగారెడ్డి జిల్లా ఒక గుండె లాంటిదని కొనియాడారు. రాజధానికి ఆనుకుని ఉండి, పారిశ్రామికంగా ఎంతో వేగంగా విస్తరిస్తున్న ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. భారీగా నిధులను కేటాయిస్తున్నామని చెప్పారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రూ. 11 వేల కోట్ల భారీ బడ్జెట్‌తో ఆర్అండ్‌బీ రహదారుల అభివృద్ధి పనులను, మరో రూ. 7 వేల కోట్లతో పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్ల విస్తరణ పనులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తెలంగాణలో పెట్టుబడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి పొరుగు రాష్ట్రాల రాజధానులను అనుసంధానించే బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే.. ప్రయాణ సమయం సగానికి పైగా తగ్గిపోవడమే కాకుండా వాణిజ్య రంగానికి ఊపు వస్తుందని భావిస్తున్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు.. రూ.20 కోట్లు కేటాయించిన ప్రభుత్వం



ఈ ఏడాది బోనాల ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించిందని ఆయన తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, విశ్వాసాలు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు, రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో జూలై 16 నుండి ఆగస్టు 13 వరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై, జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి. ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో ఉన్న దాశరథి ఆడిటోరియంలో ఆయన వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బోనాలు కేవలం ఒక మతపరమైన పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ఒక సాంస్కృతిక చిహ్నమని పేర్కొన్నారు. ఆషాఢ మాసంలో రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు హైదరాబాద్‌కు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని ప్రస్తావించిన ఆయన, చివరి భక్తుడికి కూడా దర్శనం లభించేలా చూడాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

బోనాలు, గణేష్ ఉత్సవాలు, రంజాన్, మొహర్రం వంటి ప్రధాన మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన అనుభవం హైదరాబాద్ యంత్రాంగానికి ఉందని పేర్కొన్న ఆయన, అదే సమన్వయం, ప్రణాళిక, అంకితభావంతో బోనాల ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, లక్షలాది మంది భక్తులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉన్నందున, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన అన్ని శాఖలను ఆదేశించారు.

# పాత గోల్డ్ అమ్మేస్తున్న జనం..

## బంగారం ధరలు భారీగా పడిపోతాయా? ఈ లెక్కలు చూస్తే..



పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పసిడి ధరలు భారీగా పడిపోతున్నాయి. గరిష్ఠాల నుంచి తగ్గుతుండటంతో ఇంకా తగ్గుతాయేమోనన్న భయాల కారణంగా జనం పాత బంగారం విక్రయించి క్యాష్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఐబిజెఎ ప్రకారం ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో భారతీయ కుటుంబాలు ఏకంగా 50 టన్నుల వరకు పాత బంగారం విక్రయించారు. బంగారం ధరల్లో ఎప్పుడేం జరుగుతుందో ఊహించడమే కష్టంగా మారుతోంది. కొంత కాలంగా రికార్డు స్థాయి నుంచి బంగారం ధరలు భారీగా పడిపోతుండగా, ఇంకా పడిపోతాయేమోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఇవే భయాలు ఇన్వెస్టర్లతో పాటు సామాన్యుల్లోనూ నెలకొంది. ఈ ధరల పతనం భయంతో దేశవ్యాప్తంగా జనం తమ ఇళ్లలో ఉన్న పాత బంగారాన్ని భారీగా విక్రయిస్తున్నారు. తాజా నివేదికలు ఇవే సూచిస్తున్నాయి. ఇండియన్ బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ఐబిజెఎ లేటెస్ట్ రిపోర్ట్ ప్రకారం గత 3 నెలల్లోనే ఏకంగా 50 టన్నులు అంటే 50 వేల కిలోల వరకు పాత పసిడిని జనాలు క్యాష్ చేసుకున్నట్లు తెలుస్తోంది. అసలు మార్కెట్లో ఈ భయానికి కారణాలేంటి ఇంతకీ నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం. పాత బంగారం విక్రయాలు సమీక్షా త్రైమాసికంలో 50 టన్నులుగా ఉండగా ఇది అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 43 శాతం వరకు పెరిగింది. కొద్ది రోజుల కిందటి వరకు బంగారం ధర 22 క్యారెట్లకు తులం రూ. 1.40 లక్షల మార్కు వద్ద ఉండగా.. రానున్న రోజుల్లో రూ. 1.20 లక్షలకు దిగొస్తుందన్న అంచనాలతోనే పాత బంగారం విక్రయాలు పెరిగినట్లు భావిస్తున్నారు. ధరలు ఇంకా తగ్గితే లాభాలు రావన్న ఆందోళనలతో ఇక్కడ కొత్త ఆర్నమెంట్స్ కోసం పాత బంగారు ఆభరణాల్ని ఎక్స్ఛేంజ్ చేయడంతో పోలిస్తే.. అమ్మి లాభాల్ని సొమ్ము చేసుకోవడంపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇటీవల అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరగడంతో బంగారం ధరలు భారీగా తగ్గుతూ వచ్చాయి. మరోవైపు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచుతుందన్న భయాల నేపథ్యంలోనూ బంగారం ధర తగ్గుతూ వస్తోంది. మరోవైపు బంగారానికి సంబంధించి భారతదేశం అధికంగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. బంగారం దిగుమతుల విషయంలో, ఇంకా వినియోగానికి సంబంధించి కూడా భారత్.. చైనాతో కలిసి ముందు వరుసలో ఉంటుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని భారత్ దిగుమతి చేసుకుంది. ఇప్పుడు బంగారం ధర తగ్గుతుండటంతో జనం లాకర్ల నుంచి బంగారు ఆభరణాల్ని బయటికి తీసి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30 వేల టన్నుల వరకు పసిడి ఉందని అంచనా. ఇప్పుడు పాత బంగారం విక్రయంతో మార్కెట్లోకి పసిడి లభ్యత పెరిగి రీసైక్లింగ్ ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. ఇదే కొనసాగితే బంగారం దిగుమతులు తగ్గే అవకాశం ఉంటుంది. అప్పుడు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఊతం అందించినట్లు అవుతుంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంత్ అంబానీ..

# టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం

తిరుపతి



ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ తనయడు అనంత్ అంబానీ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇవాళ తెల్లవారుజామున సుప్రభాత సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం టీటీడీకి రూ.27.5 కోట్ల విలువైన 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ప్రకటించారు. వీటితో పాటు ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, డ్రైవర్ల జీతభత్యాలను కూడా రిలయన్స్ సంస్థే భరించనుంది. మరోవైపు.. వీకెండ్ కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 24 నుంచి 26 గంటల సమయం పడుతుండటంతో టీటీడీ నాటి వీఐపీ, శ్రీవాణి దర్శనాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

తెల్లవారుజామున ఆలయంలో నిర్వహించిన శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అనంత్ అంబానీకి ఆశీర్వచనం పలకగా.. టీటీడీ అధికారులు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఆలయ అధికారులు అనంత్ అంబానీతో కాసేపు సమావేశమై టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా అనంత్ అంబానీ టీటీడీకి భారీ విరాళం ప్రకటించారు. తిరుమల ఘాట్ రోడ్డులో పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రూ.27.5 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ఇచ్చేందుకు ఆయన అంగీకారం తెలిపారు. కేవలం బస్సులనే కాకుండా.. వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సైతం నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. అంతేకాకుండా.. ఆ బస్సులను నడిపే డ్రైవర్ల జీతభత్యాలను కూడా రిలయన్స్ సంస్థే పూర్తి స్థాయిలో భరిస్తుందని అనంత్ అంబానీ స్పష్టం చేశారు. మరోవైపు, వీకెండ్ కావడంతో తిరుమల క్షేత్రం భక్తులతో పోటెత్తింది. స్వామివారి దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చారు. క్యూలైన్లు శిలాతోరణం వరకు దాటి బాలాజీ నగర్ క్యాంపస్ వరకు విస్తరించాయి. దీనివల్ల టోకెన్లు లేని సాధారణ భక్తులకు సర్వదర్శనానికి దాదాపు 24 నుంచి 26 గంటల సుదీర్ఘ సమయం పడుతోంది. భక్తుల రద్దీ ఊహించని స్థాయిలో పెరగడంతో టీటీడీ అధికారులు అప్రమత్తమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో సోమవారం నాటి వీఐపీ బ్రేక్ దర్శనాలతో పాటు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలను కూడా టీటీడీ రద్దు చేసింది. ఇందులో భాగంగా భక్తుల నుంచి ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదు. అలాగే వెబ్‌సైట్‌లో ఇన్‌స్టంట్‌గా జారీ చేసే 800 టికెట్లను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. వేల సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాదం, తాగునీరు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారు.

# వాట్సాప్ వెబ్ వాడుతున్నారా.. బీ అలర్ట్..

వాట్సాప్ వెబ్ యూజర్లకు కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ హెచ్చరిక జారీ చేసింది. వాట్సాప్ డెస్క్‌టాప్, వెబ్ యూజర్లను టార్గెట్‌గా చేసుకుని మాల్‌వేర్ చొప్పించే




ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించింది. వాట్సాప్ ఖాతాలకు అటాచ్‌మెంట్లు పంపిస్తూ.. వాటి ద్వారా మాల్ వేర్ చొప్పించేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాట్సాప్ వెబ్ వాడుతున్నవారికి ముఖ్య గమనిక. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ వెబ్, డెస్క్ టాప్ యూజర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ హెచ్చరించింది. డెస్క్ టాప్స్, వాట్సాప్ వెబ్ యూజర్ల లక్ష్యంగా మాల్ వేర్ చొప్పించే ప్రయత్నం చేస్తున్నారని అప్రమత్తం చేసింది. ఈ మాల్ వేర్ సాయంతో మీ డివైజ్‌ను మీకు తెలియకుండానే అనధికారికంగా యాక్సెస్ చేసేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నట్లు కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. ఫ్రెండ్స్ ,ఫ్యామిలీ మెంబర్స్, సహోద్యోగులు పంపే అటాచ్ మెంట్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాట్సాప్ వెబ్, వాట్సాప్ డెస్క్ టాప్ యూజర్లను టార్గెట్‌గా చేసుకుని ఈ మాల్ వేర్ అటాక్ జరుగుతోందని హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు విజువల్ బేసిక్ స్క్రిప్ట్ ఫైల్స్ పంపుతున్నారని కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. ఇందుకోసం హ్యాక్ చేసిన వాట్సప్ అకౌంట్లను వినియోగిస్తున్నట్లు వెల్లడించింది. హ్యాక్ చేసిన వాట్సాప్ ఖాతాలకే అటాచ్‌మెంట్లను పంపడం ద్వారా అవతలి వ్యక్తులు కూడా ఆ మెసేజ్ తెరిచే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. పొరపాటున ఒకసారి ఆ ఫైల్స్ తెరిస్తే.. డివైజ్ పూర్తిగా సైబర్ నేరస్థుల అధీనంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. డివైజ్ వారి కంట్రోల్‌లోకి వెళ్తే పాస్‌వర్డ్స్ చోరీతో పాటుగా ఇంకొన్ని మాల్ వేర్లు ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వాట్సాప్ ద్వారా వచ్చే అటాచ్‌మెంట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. మరోవైపు సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ రూటు మారుస్తున్నారు. గతంలో ఫోన్ కాల్స్, మెసేజుల ద్వారా లక్కీడ్రాలో డబ్బులు గెలుపొందారని లేదా మరో రకంగా ఆశచూపించి.. లింకులపై క్లిక్ చేయడం ద్వారా ఖాతాలోని నగదు ఖాళీ చేసేవారు. ఇప్పుడు ఏపీకే ఫైల్స్, విజువల్ బేసిక్ స్క్రిప్ట్ ఫైల్స్ ద్వారా మాల్ వేర్ ఫోన్లు లేదా ఇతర డివైజ్‌లలోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా మాల్ వేర్ చొప్పించి.. ఫోన్, కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లలోని విలువైన సమాచారాన్ని తస్కరిస్తున్నట్లు సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాట్సాప్ ద్వారా వచ్చే ఇలాంటి అటాచ్‌మెంట్లను ధ్రువీకరించుకున్న తర్వాతే ఓపెన్ చేయాలని సూచిస్తున్నారు.

# వ్యూహం మార్చిన గులాబీ బాస్, కీలక నిర్ణయం - కలిసొచ్చేనా..!!

తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పోటా పోటీగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. రెండున్నారేళ్ల పాలన పూర్తయిన తరువాత రేవంత్ తన రూటు మార్చారు. వచ్చే ఎన్నికల కోసం మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ సైతం కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తోంది. త్వరలో కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధం అవుతున్నారు. ఈ సమయంలో కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.



సీఎం రేవంత్.. కేటీఆర్ ఇప్పుడు ఇద్దరూ గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా రంగంలోకి దిగారు. SIR పైనా ఫోకస్ చేసారు. పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ బై పోల్ తరువాత గ్రేటర్ పైన బీఆర్ఎస్ ఎలాగైనా పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. అటు 2023 ఎన్నికల్లో ఒక్క సీటు పార్టీకి రాకున్నా.. బైపోల్స్ లో రెండు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ గ్రేటర్ పరిధిలోని మూడు కార్పోరేషన్లు గెలుచుకోవాలని ప్రయత్నిస్తోంది. గ్రేటర్ కేంద్రంగా కేటీఆర్ కొత్త వ్యూహాలతో దూసుకుపోతున్నారు. గ్రేటర్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ, నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ కేడర్‌లో కొత్త జోష్ నింపుతున్నారు. గ్రేటర్ పరిధిలోనే ఏకంగా 24 అసెంబ్లీ నియోజకవర్గాలు విస్తరించి ఉన్నాయి. దీనికి ఆనుకుని ఉన్న శివారు నియోజకవర్గాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య దాదాపు 35 కి చేరుకుంటుంది. రాష్ట్రంలో అధికారం దక్కాలంటే ఈ ప్రాంతం.. ఈ సీట్లు చాలా కీలకం. దీంతో.. అటు సీఎం రేవంత్ - ఇటు కేటీఆర్ గ్రేటర్ లో పాగా వేయాలని భావిస్తున్నారు.

గ్రేటర్ లో పాగా కోసం హోరా హోరీ

2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా, హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో మాత్రం బీఆర్ఎస్ తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అదే ఊపును రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొనసాగించి, ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీని గనుక మట్టికరిపించగలి తే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం నల్లేరుపై నడకే అని బీఆర్ఎస్ గట్టిగా భావిస్తోంది. ఇక్కడ సాధించే విజయం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి గట్టి పునాది వేయవచ్చనేది కేటీఆర్ మాస్టర్ ప్లాన్‌గా కనిపిస్తోంది. ఇటు రేవంత్ సైతం గ్రేటర్ కేంద్రంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అటు కేటీఆర్ హైదరాబాద్‌లోని దాదాపు అన్ని నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. కేవలం పార్టీ కార్యాలయాలకే పరిమితం కాకుండా, నేరుగా నియోజకవర్గాల వారీగా పర్యటిస్తూ స్థానిక లీడర్లతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ.. ఎన్నికల సమరానికి క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. దీంతో.. ఇప్పుడు గ్రేటర్ లో నువ్వా నేనా అన్నట్లు గా ఎన్నికల షెడ్యూల్ రాకముందే రాజకీయ పరిస్థితి నెలకొని ఉంది.

# అద్దిరిపోయే ఊటీ టూర్ ప్యాకేజీ.. చీప్ అండ్ బెస్ట్.. 4 రోజులు పండగే..!



ఈ రోజుల్లో అందరూ ఉరుకులు పరుగులు, బిజీ బిజీ లైఫ్ ను గడుపుతున్నారు. వీక్ మొత్తం ఎంజాయ్ చేసి వీకెండ్ లో కాస్త రిలాక్స్ అవ్వాలని అనుకుంటున్నారు. అయితే వారాంతం, ఇతర సెలవుల్లో చాలా మంది దగ్గరలోని టూరిస్టు ప్రాంతాలను విజిట్ చేస్తుంటారు. మరికొంతమంది ఇతర రాష్ట్రాల్లోని ప్రకృతి రమణీయమైన ప్రదేశాలను ఆస్వాదించేందుకు వెళ్తుంటారు. అయితే తమిళనాడులోని ఫేమస్ హిల్ స్టేషన్ అయిన ఊటీని సందర్శించాలని చాలా మందికి ఉంటుంది. ఈ ప్రాంతాన్ని 'క్వీన్ ఆఫ్ హిల్ స్టేషన్స్' అని పిలుస్తుంటారు. కానీ తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ప్రాంతానికి ఎలా చేరుకోవాలో తెలియక అనేక ఇబ్బందులు పడుతుంటారు. వారికోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (IRCTC) అద్దిరిపోయే టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. చీప్ అండ్ బెస్ట్ పద్ధతిలో తక్కువ ధరకే ఊటీ, కూనూర్ ఇతర టూరిస్ట్ ప్రాంతాలను చుట్టేసిరావచ్చు. ఇక ఈ టూర్ మొత్తం 3 రాత్రులు, 4 రోజులపాటు కొనసాగుతుంది. ప్యాకేజీ ధర విషయానికి వస్తే ఒక్కొక్కరికీ



రూ. 13,260 గా నిర్ణయించారు. ఈ ప్యాకేజీలో భాగంగానే హోటల్ ఫెసిలిటీ, ఫుడ్, స్థానిక రవాణా లాంటి పలు సదుపాయాలను IRCTC కల్పిస్తోంది. తక్కువ ధరకే ఊటీలోని అనేక పర్యాటక ప్రాంతాలను చుట్టేసే అవకాశం ఉంది కాబట్టి నేచర్ లవర్స్ ఈ టూర్ కు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఊటీ టూర్ లో భాగంగా ఊటీ బొటానికల్ గార్డెన్స్, ఊటీ సరస్సు, దోడబెట్ట శిఖరం, రోజ్ గార్డెన్, పైకారా జలపాతం తదితర ప్రాంతాలను వీక్షించే అవకాశం ఉంది. అలాగే ఊటీలో నీలగిరి మౌంటెన్ ట్రైన్ జర్నీ, టీ తోటలు, మధుమలై నేషనల్ పార్క్, ఇతర ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు పర్యటకులకు ఆహ్లాదకరమైన ఆనందాన్ని కలిగిస్తున్నాయి. అంతేకాక ఊటీలో బ్రిటిష్ కాలం నాటి నిర్మాణాలు, అందమైన సరస్సులు, పూల తోటలకు ప్రసిద్ధి చెందింది. ప్రకృతి ప్రేమికులు, ఫొటోగ్రఫీ ఆసక్తి ఉన్నవాళ్లు, కుటుంబంతో ప్రశాంతమైన సమయాన్ని గడపాలనుకునేవారికి ఈ పర్యటన చాలా అనుకూలంగా ఉంటుంది. ఇక ఈ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలు, బుకింగ్ సమాచారం కోసం IRCTC టూరిజం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

# భీమ్ పేమెంట్స్ యాప్ వాడుతున్న వారికి గుడ్ న్యూస్..!

నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీస్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన భీమ్ యాప్‌లో మరిన్ని ఆర్థిక సర్వీసులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. పలు ఆర్థిక సంస్థలతో కలిసి రుణాలు, పింఛన్ పథకాలు, బీమా, ఇన్వెస్ట్మెంట్ అప్షన్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. భీమ్ పేమెంట్స్ యాప్ గత 12 నెలల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025 జూన్ నుంచి 2026 మే మధ్య భీమ్ పేమెంట్స్ యాప్ లావాదేవీల సంఖ్య మూడు రెట్లకు పెరిగింది. 2025 జూన్ లో భీమ్ పేమెంట్స్ 79.64 మిలియన్ల నుంచి 206 మే నాటికి 244 మిలియన్లకు పెరిగింది. మే 2026లో భీమ్ ఈ ప్లాట్‌ఫారమ్ రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలను జరిగాయి. తెలంగాణలో కూడా భీమ్ యాప్ వాడకం పెరిగింది. రాష్ట్రంలో 2025 నుంచి 2026 మధ్య లావాదేవీలు మూడు రెట్లు పెరిగాయి. 2026 మేలో రాష్ట్రంలోని ఈ ప్లాట్‌ఫారమ్‌పై జరిగిన వ్యాపార లావాదేవీలలో కిరాణా సరుకుల వాటా 23.9 శాతంగా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఫుడ్ అవుట్‌లెట్లు 18.1 శాతం ఉండగా క్విక్ కామర్స్ 11.6 శాతంగా ఉంది. డైరీ, బేకరీలు 3.2 శాతం ఉండగా, ఇంధన కేంద్రాలు 2.8 శాతం, ఈ-కామర్స్ 2.2 శాతం, ప్రభుత్వ సేవలు 2 శాతంగా ఉన్నాయి.

తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా భీమ్ పేమెంట్స్ యాప్ బలమైన వృద్ధిని సాధిస్తుందని ఆ సంస్థ ఎండీ లలిత నటరాజ్ తెలిపారు. కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్‌లెట్లు, క్విక్ కామర్స్ వంటి విభాగాలలో జరుగుతున్న లావాదేవీల ద్వారా ఈ వృద్ధి సాధిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే భీమ్ పేమెంట్స్ యాప్ లో రుణాలు, పింఛన్ పథకాలు, బీమా, ఇన్వెస్ట్మెంట్ అప్షన్లను తీసుకోస్తామని ప్రకటించారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీస్ లిమిటెడ్ ప్రకారం భీమ్ యాప్ లో రుణాలు, పింఛన్ పథకాలు, బీమా, ఇన్వెస్ట్మెంట్ అప్షన్లను అందుబాటులోకి వృద్ధి మరితం పెరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ రంగంలో ఇప్పటికే గట్టి పోటీ ఉంది. ఫోన్ పే, గూగుల్ పే తమ యాప్ లో అనేక సేవలు అందిస్తున్నాయి. వీటిని తట్టుకుని భీమ్ యాప్ మరింత ముందుకు వెళ్లాలంటే.. వినియోగదారులను మరింతగా ఆకర్షించాలని చెబుతున్నారు.దేశంలో యూపీఐ చెల్లింపులు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక యూపీఏ పేమెంట్లు ఇండియాలోనే జరుగుతున్నాయి. ప్రజలకు అనేక యూపీఐ యూపీఐ యాప్స్ రావడంతో పాటు రివార్డులు కూడా అందిస్తుండడంతో వాటిని వినియోగించేవారి సంఖ్య భారీగా ఉంది.

# టీజీఎస్ఆర్టీసీ కాసుల వర్షం
# మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి లాభాల్లోకి



పదేళ్ల నష్టాల తర్వాత టీజీఎస్ఆర్టీసీ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,059.2 కోట్ల రికార్డు స్థాయి వార్షిక లాభాలను సాధించింది. మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల బస్సు ఆక్యుపెన్సీ 67 శాతం నుంచి 98 శాతానికి పెరగడం, టోల్ సవరణలు, ప్రభుత్వ నిధులు ఇందుకు కారణాలుగా ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. రానున్న 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ. 9,639.5 కోట్ల ఆదాయం, రూ. 1,118.8 కోట్ల ప్రాఫిట్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి ప్రభుత్వ నివేదికలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత పదేళ్లుగా నష్టాల్లో చిక్కుకుని కొట్టుమిట్టాడిన ఆర్టీసీ మునుపెన్నడూ లేని విధంగా భారీ లాభాల బాట పట్టింది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో టీజీఎస్ఆర్టీసీ ఏకంగా రూ. 1,059.2 కోట్ల వార్షిక మిగులును సాధించి.. చరిత్రలోనే అత్యధిక వార్షిక లాభాన్ని నమోదు చేసింది. ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరగడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సకాలంలో నిధుల రీయింబర్స్‌మెంట్ చేయడం, సంస్థ తీసుకున్న ఖర్చుల నియంత్రణ చర్యలు ఈ చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తాజా నివేదిక ప్రకారం.. టీజీఎస్ఆర్టీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) లోనూ ఇదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే రాబోయే ఏడాదికి రూ. 1,118.8 కోట్ల మిగులు సంపాదనను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం ఖర్చులు రూ. 8,520.6 కోట్లుగా ఉండవచ్చని అంచనా వేయగా.. రాబడి రూ. 9,639.5 కోట్లకు చేరుకుంటుందని ప్రణాళికలు సిద్ధం చేసింది. గడచిన దశాబ్ద కాలంలో సంస్థ ఆదాయం స్థిరంగా పెరుగుతూ వచ్చింది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత 2014-15లో కేవలం రూ. 3,294 కోట్లుగా ఉన్న టీజీఎస్ఆర్టీసీ ఆదాయం.. 2025-26 నాటికి రికార్డు స్థాయిలో రూ. 9,374.18 కోట్లకు చేరటం సంస్థ సాధించిన ప్రగతికి నిదర్శనమని అధికారులు చెబుతున్నారు. సంస్థ సాధించిన ఈ విజయంపై టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి స్పందిస్తూ.. డిసెంబర్ 2023లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం సంస్థ పునరుజ్జీవనానికి ఎంతగానో దోహదపడిందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య ఊహించని విధంగా పెరిగిందని చెప్పారు. గతంలో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో కేవలం 67 శాతంగా ఉండేదని.. అది కాస్తా ఇప్పుడు ఏకంగా 98 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. దీనికితోడు ప్రయాణికుల ఛార్జీలలో చేసిన కొన్ని వ్యూహాత్మక సవరణలు కూడా సంస్థ ఆదాయాన్ని పెంచాయని ఎండీ తెలిపారు. టోల్ ఛార్జీలు, సేఫ్టీ సెస్, రౌండ్-అప్ ఛార్జీల సవరణ ద్వారా అదనపు రాబడి సమకూరినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రయాణికుల ఆదరణ మరింత పెరిగే అవకాశం ఉన్నందున.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ టీజీఎస్ఆర్టీసీ తన లాభాల పరంపరను విజయవంతంగా కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరంతర నష్టాలతో ప్రభుత్వ సహాయంపై ఆధారపడిన ఆర్టీసీ.. ఇప్పుడు స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# అమర్‌నాథ్ యాత్రకు వేళాయె

## జులై 3 నుంచి: రిజిస్ట్రేషన్, నిబంధనలు, ఏర్పాట్లు ఇలా



హిమాలయాల మంచు కొండల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ శైవ క్షేత్ర దర్శనానికి సమయం ఆసన్నమైంది. ఏటా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించుకునే ఈ యాత్ర జూలై 3వ తేదీన ప్రారంభం కానుంది. జమ్మూ కాశ్మీర్‌లో సుమారు 3,888 మీటర్ల ఎత్తు గల ప్రాంతంలో సహజ సిద్ధంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఇప్పటికే సన్నాహాలు చేసుకుంటోన్నారు. దాదాపు నెలన్నర రోజుల పాటు సుదీర్ఘంగా సాగనున్న ఈ విశిష్ట ఆధ్యాత్మిక యాత్ర ఆగస్టు 9వ తేదీన రక్షా బంధన్ పండుగ పర్వదినంతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో అమర్‌నాథ్ బోర్డ్‌తో పాటు స్థానిక జమ్మూ కాశ్మీర్ యంత్రాంగం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పనను పూర్తి చేసింది. ఈ సారి రికార్డు స్థాయిలో తరలిరావచ్చుని భావిస్తున్న యాత్రికులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు.

యాత్ర సాఫీగా సాగేలా చూడడానికి వీలుగా గుహాలయానికి వెళ్లే రోడ్లను మరమ్మతు చేశారు. దారిపొడవునా వైద్య సేవలు, పారిశుద్ధ్యం, అత్యవసర సహాయక చర్యలు తీసుకున్నారు. అత్యంత క్లిష్టమైన కొండ దారులలో ప్రయాణించాల్సి ఉన్నందున యాత్రికుల భద్రత కోసం భారీగా బలగాలను మోహరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ తక్షణమే స్పందించేందుకు వీలుగా విపత్తు నిర్వహణ బలగాలు, అత్యవసర వ్యవస్థలు మార్గమధ్యంలో నిరంతరం అందుబాటులో ఉంటాయి.

### భద్రత, ప్రయాణ మార్గాలు

భక్తుల భద్రతే పరమావధిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. యాత్రా మార్గాలు, బేస్ క్యాంపుల వద్ద జవాన్లతో కట్టుదిట్టమైన నిఘా ఉంచారు. కీలక ప్రాంతాల్లో అధునాతన నిఘా వ్యవస్థలు, చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే తక్షణమే స్పందించేందుకు సహాయక శిబిరాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. అమర్‌నాథ్ గుహను చేరుకోవడానికి యాత్రికులకు ప్రధానంగా రెండు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో పహల్గావ్ మీదుగా సాగే మొదటి మార్గం పొడవైనది. అయినప్పటికీ.. కొండ వాలు తక్కువగా ఉండి ప్రయాణం కొంత సులభంగా ఉంటుంది. రెండోదైన బాల్తల్ మార్గం తక్కువ దూరంతో కూడుకున్నది. ఇది నిటారుగా ఉంటుంది. ఈ రూట్ లో ప్రయాణం సవాల్ తో కూడుకున్నది. భక్తులు తమ వీలును బట్టి ఈ రెండు మార్గాలలో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉంటుంది. తప్పనిసరి రిజిస్ట్రేషన్.. ఈ నియమాలు గుర్తుంచుకోండి

ఈ పవిత్ర యాత్రలో పాల్గొనదలచిన ప్రతి ఒక్క భక్తుడికి అధికారిక రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. గుహాలయం అధిక ఎత్తులో ఉండటం వల్ల అక్కడ ఆక్సిజన్ లెవెల్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల శారీరక దృఢత్వం చాలా ముఖ్యం. ప్రతి యాత్రికుడు తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వ డాక్టర్ల నుంచి పొందిన ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రాన్ని రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించాల్సి ఉంటుంది. అనుమతి లేని యాత్రికులను బేస్ క్యాంపుల దాటి వెళ్లేందుకు నిరాకరిస్తారు. యాత్రికులు వెంట తీసుకువెళ్లవలసిన వస్తువుల గురించి కూడా యంత్రాంగం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. అత్యంత చల్లని వాతావరణం ఉండే అవకాశం ఉన్నందున తగినన్ని థర్మల్ దుస్తులు, రెయిన్ కోట్లు, బూట్లను వెంట ఉంచుకోవాలి. యాత్ర సమయంలో ఎల్లప్పుడూ తగినంత నీరు తాగుతూ శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. రోజువారీ వాతావరణ నివేదికలను అనుసరిస్తూ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, జనసమయం విలేకరి : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలిలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె అర్జిదారులకు హామీ ఇచ్చారు. జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి సమస్యలను తీర్చేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధికారులు ప్రజల సమస్యలను ఓర్పుగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కారం లేని సమస్యలైతే అందుకు గల కారణాలను స్పష్టంగా ప్రజలకు వివరించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన ఫైళ్లను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులో పరిష్కరించాలని, ప్రతి కార్యాలయంలో ఫైళ్ల కదలిక నిరంతరంగా కొనసాగాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులు, ప్రజావాణి దరఖాస్తులు, గ్రీవెన్స్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డుల శాఖ, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్యుత్ శాఖ, విద్య, వైద్యం, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 137 వినతులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, జడ్.పి.సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకటరెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరుగుతున్న పులుల సంఖ్య

అచ్చంపేట :తెలంగాణలో పులుల సంఖ్య పెరుగుతున్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 42 పులులు ఉన్నట్లు గుర్తించారు. అడవిలో వేలాది కెమెరాలతో కొన్ని నెలలపాటు



సర్వే నిర్వహించి లెక్కించారు. ఆడ, మగ పులులతోపాటు పిల్లలు కూడా ఎక్కువగా ఉండటంతో.. అడవుల్లో పులుల సంతానోత్పత్తి విజయవంతం అవుతోందని అధికారులు గుర్తించారు. అటవీ శాఖ ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026 రిపోర్టులో ఈ విషయాలు వెల్లడయ్యాయి. తెలంగాణలో పులుల సంరక్షణకు చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని అర్థం అవుతోంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీఈ) 2026 సర్వేలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో మొత్తం 42 పులులను గుర్తించినట్లు అటవీ శాఖ ప్రాథమిక నివేదిక వెల్లడించింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో గుర్తించిన 42 పులుల్లో.. 18 ఆడ పులులు, 14 మగ పులులు, 2 సబ్ అడల్ట్స్, 8 పులి పిల్లలు ఉన్నాయని తెలుస్తోంది. 2,611 చదరపు కిలోమీటర్ల అడవిలో 2,240 కెమెరా ట్రాప్‌లతో 8 నెలలపాటు సర్వే నిర్వహించారు. పులి పిల్లల ఉనికి ఎక్కువగా కనిపించడం సంతానోత్పత్తి విజయానికి సంకేతమని అధికారులు తెలిపారు. ఈ సర్వే పులుల సంరక్షణకు కీలకమైన శాస్త్రీయ సమాచారాన్ని అందించనుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 2025 నవంబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు మొత్తం 8 నెలలపాటు ఈ సర్వేను నిర్వహించారు. పులుల కదలికలను కచ్చితంగా గుర్తించేందుకు టైగర్ రిజర్వ్‌ను 2 చదరపు కిలోమీటర్ల గ్రిడ్‌లుగా విభజించారు. మొత్తం 1120 ప్రాంతాల్లో 2240 కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు. ఈ సర్వేను 4 విడతలుగా నిర్వహించగా ప్రతి విడతలో కెమెరాలను 30 రోజుల పాటు నిరంతరంగా పర్యవేక్షించారు. దీంతో పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంచారం కూడా ఆ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి.

ఈ సర్వేను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్యయ నాగర్‌కర్నూల్ జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర పర్యవేక్షణలో నిర్వహించారు. ఫారెస్ట్ డివిజనల్ అధికారులు, రేంజ్ అధికారులు, ఫ్రంట్‌లైన్ ఫారెస్ట్ సిబ్బంది, రిజర్వ్ బయాలజిస్టులు, హైటికోస్ బృందం కలిసి ప్రణాళిక రూపొందించడం నుంచి డేటా విశ్లేషణ వరకు అన్ని దశల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ పులుల అంచనా కార్యక్రమంలో ఈ కెమెరా ట్రాప్ సర్వే అత్యంత కీలకంగా ఉంటుంది. ఈ సర్వే ద్వారా పులుల జనాభా, వాటి వ్యాప్తి, ఆహార జీవుల లభ్యత, అడవుల నాణ్యత వంటి అంశాలపై శాస్త్రీయ సమాచారాన్ని సేకరిస్తారు. ఈ సమాచారం భవిష్యత్తులో పులుల సంరక్షణకు మరింత సమర్థవంతమైన వ్యూహాలు రూపొందించేందుకు ఉపయోగపడుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# పంచముఖ సంకటహర మహాగణపతి గా ఖైరతాబాద్ గణేశ్




హైదరాబాద్ లో ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు 70 ఏళ్లకుపైగా చరిత్ర ఉంది. ఇక ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకల కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమై ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది(2026) అంటే 72 వ సంవత్సరం 69 అడుగుల ఎత్తులో "పంచముఖ సంకటహర మహాగణపతి" గా ఖైరతాబాద్ బడా గణేశ్ భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. ఈ మేరకు తాజాగా ఉత్సవ కమిటీ నమూనా పోస్టర్ ను ఆవిష్కరించింది.

పంచముఖ సంకటహర మహాగణపతికి ఓవైపు సోమనాథ్ జ్యోతిర్లింగం ఉండనుంది. అలాగే మరోవైపు కాళీమాతా విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 14న వినాయక చవితి పండగ జరగనుంది. అనంతరం 11 రోజులపాటు ఘనంగా గణేష్ నవరాత్రులను నిర్వహించనున్నారు. ఇక ఇవాళ కర్ర పూజతో విగ్రహ తయారీ అధికారికంగా ప్రారంభం కావడంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది.

ఖైరతాబాద్ లో ప్రతి ఏడాది విగ్రహాన్ని సరికొత్తగా తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది 2025 లో 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఆ సమయంలో స్వామి వారికి కుడి పక్కన శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీసమేత హయగ్రీవ స్వామి వారు ఉండగా.. ఇక ఎడమవైపు లలిత త్రిపుర సుందరి, శ్రీ గజ్జలమ్మ దేవి అమ్మవార్లు కొలువుదీరి ఉన్నారు. ఏటా తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు ఖైరతాబాద్ గణేశ్ ను దర్శించుకునేందుకు వస్తుంటారు.

ప్రతియేటా ఈ సంఖ్య పెరుగుతూనే ఉండటం విశేషం. ఎప్పుడో 1954 లో అప్పటి ప్రముఖ స్వాతంత్ర్య సమయయోధుడు బాల గంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఒక్క అడుగుతో ఖైరతాబాద్ లో గణేశ్ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అలా ఒక్కో అడుగు పెరుగుతూ ఈ ఏడాదికి 72 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఎత్తు సైతం 69 అడుగులకు చేరుకుంది.

# జీవితాగ్నిలో బెండవర చరిత్ర-12 పుస్తకాల విడుదల

*కర్ణాటక సాహిత్య అకాడమీ 'మహిళా మున్నాడే' పథకం కింద, రాష్ట్రంలోని విజయవంతమైన మహిళలు రచించిన 54 పుస్తకాలను బెంగళూరులోని నయన ఆడిటోరియంలో విడుదల చేసింది. ఈ పథకం కింద, సీనియర్ జర్నలిస్ట్ కె. శాంతకుమారి రచించిన 'కమలాదేవి చటోపాధ్యాయ' పుస్తకాన్ని విడుదల చేశారు. దీనిని ప్రోత్సహించేందుకు సీనియర్ జర్నలిస్టులు బెంగళూరులోని ప్రెస్ క్లబ్‌లో మరోసారి ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, మీడియా అకాడమీ మాజీ అధ్యక్షుడు ఎం. పొన్నప్ప, జగదీష్, శ్రీమతి అంబిక, ఫోటోగ్రాఫర్ జగదీష్, పుస్తక రచయిత్రి కె. శాంతకుమారి, జుల్ఫీ కర్ అహ్మద్, గండాసి సదానంద స్వామి పాల్గొన్నారు.*

"జీవితాగ్నిలో బెండవర చరిత్ర" అనే అంశంపై మహిళలు రచించిన 12 పుస్తకాలను హంపి కన్నడ విశ్వవిద్యాలయానికి చెందిన 'ఒనకె ఒబవ్వ' అధ్యయన కేంద్రం ఇక్కడ భువన సభలో విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కుడ్లిగి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. ఎన్. టి. శ్రీనివాస్, ఈ విశ్వవిద్యాలయంలో మహిళలు పనిచేయడం వల్ల



కలిగే లాభనష్టాలపై ఒక పుస్తకం విడుదల కావడం సంతోషకరమైన విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో హంపి విశ్వవిద్యాలయం అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే నిధులను విడుదల చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

జీవాగ్నిలో బెండవర చరిత్ర. 12 పుస్తకాలకు అధిపతి, సంపాదకుడైన డా. ఎన్. చిన్నస్వామి సోసలే మాట్లాడుతూ, గత పదేళ్లలో 'ఒనకే ఒబవ్వన స్టడీ గ్రూప్' అనేక విద్యా సంబంధిత కార్యక్రమాలు చేపట్టి పురోగమించిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా దోపిడీకి గురైన వర్గం యొక్క జీవనవిధానం, సాంస్కృతిక సంక్షోభం, రాజ్యాంగ చట్టంపై అవగాహన కల్పించడానికి నిష్ణాతులైన రచయితలు ఇటువంటి రచనలను ఉపయోగించుకున్నారని ఆయన అన్నారు. ఈ రచనలు కన్నడ, కన్నడిగులైన కర్ణాటక ప్రజలతో నేరుగా మాట్లాడతాయని, వారిని మాట్లాడిస్తాయని ఆయన అన్నారు. కన్నడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. విరూపాక్ష పూజార్ మాట్లాడుతూ, హంపి విశ్వవిద్యాలయం విజ్ఞాన సర్వస్వాలు, రాష్ట్ర డైరెక్టరీలతో పాటు ఇప్పటివరకు 765 ప్రచురణలను సాధించిందని అన్నారు.

బ్రాడ్ కాస్టింగ్ డైరెక్టర్ డా.బి.మహదేవయ్య, సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు.

ఇవి ప్రపంచానికి అంకితం చేయబడిన పుస్తకాలు.

1. స్ట్రీట్ ట్రేడింగ్ సెక్టార్‌లో మహిళలు -- డా; బి వి సునీత
2. గార్మెంట్స్ రంగంలో మహిళలు డా-ప్రతిభ.
3. మత్స్య పరిశ్రమలో మహిళలు --కె. సత్యవతి
4. సంచార స్త్రీలు-Dr: Ammasandra Suresh.
5. వర్కింగ్ ఉమెన్ ఆబ్జెక్టివ్ థింకింగ్ -Yamuna Gaonkar
6. మహిళా వ్యవసాయ కార్మికులుS.C.Shailaja Aswath Kolar.
7. కుటీర పరిశ్రమలలో మహిళలు – కె. శాంతకుమారి
8. గిరిజన మహిళలు – డా: రాధిక కుట్టప్ప
9. జర్నలిజంలో మహిళలు – సి. జి. మంజుల
10. సివిల్ సర్వీస్ మహిళలు – డా : మణికంఠ కంగాళ
11. కొరగ సంఘంలో మహిళలు –డా : కృష్ణప్ప కొంచాడి
12. ఇంట్లో పని చేసే మహిళలు, మాల్స్– గురురాజ్ దేశాయ్

# ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



జడ్చర్ల, మిడ్జిల్ మండలంలో నిర్వహించిన ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారులు, పశువైద్య సిబ్బందితో మాట్లాడి టీకాల కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మిడ్జిల్ మండలంలో పాడి పరిశ్రమపై అధిక సంఖ్యలో రైతులు ఆధారపడుతూ, పాల ఉత్పత్తి గణనీయంగా జరుగుతున్న నేపథ్యంలో కొత్త పశువైద్య ఉపకేంద్రాల ఏర్పాటు అవసరంపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ ప్రతిపాదనల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మండల పశువైద్యాధికారి డాక్టర్ శివరాజ్‌ను కలెక్టర్ పశువైద్య సేవలు, మండలంలో పశు సంవర్ధక రంగం పరిస్థితి, పాల ఉత్పత్తి పెంపునకు చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో పశుసంవర్ధక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్, మల్లాపూర్, వేముల గ్రామాల్లో మూడు నెలలు నిండిన ప్రతి పాడి పశువుకు, దుక్కి దున్నే పశువుకు ఉచితంగా టీకాలు వేశారు. ఒక్కరోజే మొత్తం 564 పశువులకు టీకాలు అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడంతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, పని సామర్థ్యం దెబ్బతిని రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని వివరించారు. అలాగే చర్మంపై, నోటిలో బొబ్బలు ఏర్పడి పుండ్లుగా మారడం వల్ల పశువులు మేత, నీరు తీసుకోకుండా బలహీనపడి మృత్యువాత పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. మూడు నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకా వేయించాలని పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, మండల పశువైద్యాధికారి డాక్టర్ అనూప్ శివరాజ్, పశువైద్య సిబ్బంది నర్సింహ, శ్రీనివాస్, పాండు, గోపాలమిత్రలు నరసింహ, వేణుగోపాల్, రామకృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 'సర్' షురూ.. ఏ తప్పునకు ఏ పత్రం ఇవ్వాలంటే?

తెలంగాణలో సమగ్ర ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కు రంగం సిద్ధమైంది. భారత ఎన్నికల సంఘం ఈ సర్ కార్యక్రమాన్ని నేడు ప్రారంభించనుంది. దాదాపు 90 వేల మంది సిబ్బందితో జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరిస్తారు. ఇది ఓట్ల తొలగింపు ప్రక్రియ కాదని, కేవలం జాబితా సవరణ కోసమేనని ఈసీఐ స్పష్టం చేసింది. ఇప్పటికే 2.38 కోట్ల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాగా.. 89 లక్షల మంది వివరాల్లో తేడాలున్నట్లు గుర్తించారు. వీరంతా తగిన ధ్రువీకరణ పత్రాలతో సవరణలు చేసుకోవచ్చు. అక్టోబర్ 1న తుది జాబితా విడుదలవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు భారత ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ఎన్నికల సంఘం దాదాపు 90 వేల మంది సిబ్బందితో పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగే బూత్ లెవల్ అధికారులు 35,985 మంది, వారిని పర్యవేక్షించే సూపర్ వైజర్లు 3,596 మంది కాగా.. రాజకీయ పార్టీల తరఫున ప్రతినిధులుగా ఉండే బూత్ లెవల్ ఏజెంట్లు 49,018 మంది భాగస్వాములు కానున్నారు.




ఈ సర్ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శిస్తారు. ఓటరు జాబితాలో ఇప్పటికే పేరున్న వారికి ముందుగా ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారు. ఓటర్లు తమ పేరు, వయసు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలను సరిచూసుకుని.. ఏవైనా తప్పులుంటే సవరణలు సూచించవచ్చు. ఒకవేళ బీఎల్‌వోలు వెళ్లిన సమయంలో నివాసంలో ఎవరూ లేకపోతే, సదరు ఇంటిని మరో రెండు సార్లు సందర్శిస్తారు. అప్పటికీ అందుబాటులో లేకపోతే ముసాయిదా జాబితాలో వారి పేరు పక్కన మార్క్ చేస్తారు. అలా మార్క్ పడిన వారు ఆగస్టు నెలలో ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో ఫామ్-8 సమర్పించి తమ ఓటును భద్రపరుచుకోవచ్చు. దీనిని ఆన్‌లైన్ ద్వారా కూడా సమర్పించే వెసులుబాటును ఈసీఐ కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా.. జూన్ 20 నాటికి ఆన్‌లైన్‌లో 2,38,62,322 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయింది. ఇంకా 99.64 లక్షల మంది మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంది. అయితే మ్యాపింగ్ పూర్తయిన వారిలో దాదాపు 37.67 శాతం మంది అంటే.. 89,88,175 మంది ఓటర్ల వివరాలలో వివిధ రకాల ధ్రువీకరణ వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఈ తేడాలు ఎక్కువగా ఉన్నాయి. ఆధార్ వివరాలు

సరిపోకపోవడం, పేరు, వయస్సు, లింగం మారడం, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉండటం, గతంలో భర్త పేరు ఉండి ఇప్పుడు తండ్రి పేరు రావడం వంటి 11 రకాల సమస్యలను గుర్తించారు. ఇలాంటి వారికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసి తగిన గడువు ఇచ్చి, వారు సమర్పించే ఆధారాల ప్రకారం పేర్లను జాబితాలో ఉంచుతుంది.

గతంలో అంటే 2002 ప్రాంతంలో వేరే చోట ఉండి ప్రస్తుతం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వలస వచ్చి నివసిస్తున్న వారి కోసం ఈసీఐ కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌ను వాడుతోంది. కొత్త నియోజకవర్గంలో ఫారం నింపినప్పుడు సాఫ్ట్‌వేర్ పాత రికార్డులను వెతికి ఆటోమేటిక్‌గా కొత్త రికార్డుతో లింక్ చేస్తుంది. ఒకవేళ 2002 నాటి రికార్డులు లభించకపోతే, ఓటును తొలగించకుండా ప్రస్తుత నివాసానికి సంబంధించిన ఆధార్, కరెంట్ బిల్లు, పాస్‌పోర్ట్ వంటి ప్రత్యామ్నాయ పత్రాలను పరిశీలించి ఓటును జెన్యూన్‌గా ఖరారు చేస్తారు. కొత్త ఓటర్ల విషయంలో వారి తల్లిదండ్రుల 2002 ఓటర్ ఐడీ రికార్డుతో లింక్ చేస్తారు.

## సవరణలకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు..

పేరు/ఇంటి పేరు మార్పునకు– ఆధార్ కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, పదో తరగతి మెమో.

వయసు/పుట్టిన తేదీల్లో తేడాలకు– జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో, ఆధార్, పాస్‌పోర్టు.

బంధుత్వాల తేడాలకు– కుటుంబ రేషన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ఆధార్, ఓటర్ ఐడీ.

పుట్టిన తేదీల నిరూపణకు– 1987 జూలై 1కి ముందు జన్మించిన వారు తమ పుట్టిన తేదీ, స్థల నిర్ధారణ పత్రాలు చూపాలి. ఆ తర్వాత నుంచి 2004 డిసెంబరు 2 మధ్య జన్మించిన వారు తమతో పాటు తల్లిదండ్రుల పుట్టిన తేదీ పత్రాలను కూడా సమర్పించాల్సి ఉంటుంది.

ఎన్నికల అధికారులు స్పష్టం చేసిన వివరాల ప్రకారం.. ఏ ఒక్కరి ఓటునూ ముందస్తు సమాచారం లేదా నోటీసు ఇవ్వకుండా తొలగించే అధికారం ఎవరికీ లేదు. మరణించిన వారివి, రెండు చోట్ల ఉన్న ఓట్లను మాత్రమే తొలగిస్తారు. ఓటర్లు తమ ఓటు స్టేటస్‌ను తెలంగాణ సీఈవో వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఒకవేళ స్పెల్లింగ్ తప్పుల వల్ల పేరు దొరకకపోతే.. బీఎల్‌వోలకు పాత వివరాలు చెబితే వారు బీఎల్‌వో నెట్ యాప్ గ్లోబల్ సెర్చ్ ద్వారా వెతికి అక్కడికక్కడే మ్యాన్యువల్‌గా ట్యాగ్ చేస్తారు. ఈ అవకాశాన్ని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.


## Advertisment Tariff

| | | |
|---|---|---|
| కలర్ ఫుల్ పేజీ (బ్యాక్) | : | రూ.50,000/- |
| కలర్ ఆఫ్ పేజీ (బ్యాక్) | : | రూ.30,000/- |
| కలర్ క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 20,000/- |

## బ్లాక్ & వైట్

| | | |
|---|---|---|
| ఫుల్ పేజీ | : | రూ.30,000/- |
| ఆఫ్ పేజీ | : | రూ. 20,000/- |
| క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 10,000/- |

**Cell : 9381205266**
**8977022449**

## విలేకరులు కావలెను

తెలంగాణ వ్యాప్తంగా మీ ముందుకు వస్తున్న
**జన సమయం** పక్షపత్రికకు
తెలంగాణలోని అన్ని నియోజక వర్గాల నుండి
**విలేకరులు కావలెను**
ఆసక్తి కలిగినవారు సంప్రదించండి

**సెల్: 9381205266**
**8977022449**

జన సమయం

# దేశంలోనే తొలి డేటా సెంటర్ సిటీ!

తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే మొదటి ప్రత్యేక డేటా సెంటర్ నగరాన్ని నిర్మించే గొప్ప ప్రణాళికను చేపట్టింది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి డిజిటల్ కేంద్రంగా మార్చడానికి ఈ మెగా ప్రాజెక్టు దోహదపడనుంది. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామం సమీపంలో సుమారు 1500 ఎకరాల



విస్తీర్ణంలో ఈ డేటా సెంటర్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇది దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఒకటిగా మారనుంది. డేటా సెంటర్ సిటీ. సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం ఈ ప్రాజెక్టు ద్వారా అంతర్జాతీయ స్థాయి హైపర్ స్కేల్ డేటా సెంటర్ సంస్థలను ఆకర్షించి, హైదరాబాద్ డిజిటల్ రంగంలో మరింత ముందుకు సాగేలా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారులు ఈ ప్రాజెక్టుపై వివిధ సమీక్షలు నిర్వహించారు. నీటి, విద్యుత్, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి అన్ని మౌలిక అవసరాలపై పూర్తి వివరాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. వివిధ గ్లోబల్ కంపెనీలతో ఒప్పందాలతో పెరగనున్న డేటా సెంటర్ల సామర్థ్యం ఐటీ మరియు పరిశ్రమల శాఖ ఇప్పటికే అవసరమైన భూమిని గుర్తించి, పనులను వేగవంతం చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 150 నుంచి 200 మెగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇంకా ప్రభుత్వం భూములు కేటాయించిన మరిన్ని 5గిగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. రానున్న కాలంలో వివిధ గ్లోబల్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారామొత్తం డేటాసెంటర్ల సామర్థ్యం 11గిగావాట్లకు మించి పెరగనుందని అధికారులు తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ మోడల్ ద్వారా మురుగునీటి శుద్ధీకరణ ప్రస్తుతం అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో పాటు CtrlS, క్యాపిటాలాండ్, చీమ డేటా, సిఫీ, STT గ్లోబల్ వంటి కంపెనీలు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్లను నడుపుతున్నాయి. డేటా సెంటర్ల నిర్వహణలో నీటి అవసరం చాలా కీలకం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సర్క్యులర్ ఎకానమీ మోడల్‌ను అనుసరించి మురుగు నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలని నిర్ణయించింది. విద్యుత్ సరఫరాకు ఓపెన్ యాక్సెస్ వ్యవస్థ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో రోజుకు 1750 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉన్న 41 స్టేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పని చేస్తున్నాయి. వీటి నుంచి సుమారు 530 మిలియన్ లీటర్ల శుద్ధి చేసిన నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించేందుకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా విషయంలో కంపెనీలు ఓపెన్ యాక్సెస్ వ్యవస్థ ద్వారా సులభంగా విద్యుత్ పొందేలా అవకాశాలను పరిశీలిస్తున్నారు. తెలంగాణ ఆర్థికవ్యవస్థకు కొత్త ఊపిరి శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో ఉండటం, మంచి మౌలిక సదుపాయాలు ఉండటం వల్ల చందన్‌వెల్లి మరియు ఫ్యాబ్ సిటీ ప్రాంతాలు ఇప్పటికే విదేశీ పెట్టుబడులకు ఆకర్షణీయ కేంద్రాలుగా మారాయి. ఈ డేటా సెంటర్ సిటీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ఆర్థికవ్యవస్థకు కొత్త ఊపిరి వస్తుంది. ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. డిజిటల్ భద్రత, డేటా నిల్వ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతల్లో భారతదేశం స్వయంసమృద్ధి సాధించడానికి ఈ ప్రాజెక్టు మైలురాయిగా నిలుస్తుంది.

# మార్కెట్ చరిత్రలోనే తొలిసారి.. మొక్కజొన్నకు రికార్డు ధర

వరంగల్‌లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న పంటకు రికార్డు స్థాయిలో క్వింటాకు రూ. 2310 ధర లభించింది. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 కు సమానంగా ప్రైవేటు



వ్యాపారులు ఈ స్థాయిలో ధర పలకడం ఇదే తొలిసారి అని మార్కెట్ అధికారులు తెలిపారు. పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన రైతు మామిండ్ల దేవేందర్ తన రెండెకరాల్లో పండించిన 72 క్వింటాళ్ల మొక్కజొన్నను ఈ ధరకు విక్రయించి భారీ లాభాలు గడించారు. ప్రభుత్వ మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో కొనుగోళ్ల జాప్యం కారణంగా పంటను ఇంట్లోనే నిల్వ ఉంచిన రైతుకు.. ఓపెన్ మార్కెట్లో ఈ ఊహించని భారీ ధర లభించడంతో హర్షం వ్యక్తమవుతోంది. ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్లలో ఒకటిగా పేరుగాంచిన వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో సరికొత్త రికార్డు నమోదైంది. మంగళవారం జరిగిన పంట కొనుగోళ్లలో మొక్కజొన్న పంటకు మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యధిక ధర లభించింది. ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మరీ క్వింటా మొక్కజొన్నకు గరిష్ఠంగా రూ. 2,310 ధర చెల్లించి కొనుగోలు చేశారు. ఓపెన్ మార్కెట్లో ఇంత భారీ మొత్తంలో ధర పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సాధారణంగా వచ్చే ధరల కంటే ఇది చాలా ఎక్కువ కావడం విశేషం. జిల్లాలోని పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన రైతు మామిండ్ల దేవేందర్‌కు ఈ రికార్డు ధర దక్కింది. ఆయన తనకున్న రెండెకరాల భూమిలో రూ. 50 వేల పెట్టుబడితో మొక్కజొన్న సాగు చేశారు. వాతావరణం అనుకూలించడంతో పాటు సరైన యాజమాన్య పద్ధతులు పాటించడంతో రైతుకు ఎకరాకు ఆశించిన దానికంటే మంచి దిగుబడి వచ్చింది. మొత్తం రెండెకరాల నుంచి 72 క్వింటాళ్ల మొక్కజొన్న దిగుబడి సాధించారు. ఈ పంట సరుకును ఎనుమాముల మార్కెట్‌కు తీసుకురాగా.. అక్కడి ప్రైవేటు వ్యాపారులు నాణ్యతను పరిశీలించి క్వింటాకు రూ. 2,310 చొప్పున మొత్తం పంటను కొనుగోలు చేశారు. పెట్టుబడితో పోలిస్తే రైతు దేవేందర్‌కు ఊహించని రీతిలో భారీ లాభం చేకూరింది. నిజానికి, ప్రభుత్వం ప్రకటించిన మొక్కజొన్న మద్దతు ధర క్వింటాకు రూ. 2,400 గా ఉంది. అయితే ప్రభుత్వ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాల్లో సరుకు సేకరణ ప్రక్రియ తీవ్ర జాప్యంగా సాగుతోంది. టెక్నికల్ సమస్యలు, ఇతర కారణాల వల్ల కొనుగోళ్లు ఆలస్యం అవుతుండటంతో రైతు దేవేందర్ ఇంతకాలం తన పంటను ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. మార్కెట్లో డిమాండ్ పెరిగే వరకు వేచి చూశారు. ఇప్పుడు ఓపెన్ మార్కెట్లోనే మద్దతు ధరకు కేవలం 90 రూపాయల తక్కువతో మంచి ధర రావడం చాలా సంతోషంగా ఉందని సదరు రైతు వెల్లడించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 కు అత్యంత సమీపంగా ప్రైవేటు వ్యాపారులు రూ. 2,310 లు వెచ్చించి మొక్కజొన్నను కొనుగోలు చేయడం ఇదే తొలిసారని ఎనుమాముల మార్కెట్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. సాధారణంగా మార్కెట్ సీజన్ ప్రారంభంలో వ్యాపారులు తక్కువ ధరలకే కొనుగోలు చేస్తుంటారని కానీ ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, నాణ్యమైన దిగుబడి కారణంగానే ఈ రికార్డు ధర సాధ్యమైందని వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన రైతులకు కూడా ఇదే తరహాలో మంచి ధరలు లభించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# డ్రగ్స్ మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలంతా కలిసిరావాలి : సీఎం రేవంత్ రెడ్డి

**హైద్రాబాద్, జన సమయం ప్రతినిధి:**

మత్తు పదార్థాల మహమ్మారిని రూపుమాపి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలంతా ఏకం కావాలని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వారు ప్రత్యేక సందేశాలు జారీ చేశారు. డ్రగ్స్ అలవాటు వ్యక్తుల జీవితాలనే కాకుండా కుటుంబాలను నాశనం చేస్తూ.. తీవ్ర శాంతి, భద్రతల సమస్యలకు కారణం అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పౌరులంతా చేతులు కలపాలని శుక్రవారం పిలుపునిచ్చారు. యువతను ఈ వ్యసనం నుంచి కాపాడుకోవడం ద్వారానే దేశ భవిష్యత్తును సురక్షితం చేయగలమని స్పష్టం చేశారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరమంటూ..!

ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వ్యసనం అనేది కేవలం ఒక వ్యక్తికి మాత్రమే పరిమితం కాదని, అది ఒక కుటుంబంతో పాటు యావత్ సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశ సంపద అయిన యువత ఈ మాయలో పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. యువతంతా చెడు



అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. 'డ్రగ్స్ రహిత తెలంగాణ డ్రగ్స్ రహిత భారతదేశం' అనే గొప్ప లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్క పౌరుడు నడుం బిగించాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

## డ్రగ్స్ ఉనికిని కనిపెట్టడం పౌరుల బాధ్యత కూడా..!

మత్తు పదార్థాల వినియోగం కేవలం వ్యక్తిగత వినాశనానికే కాకుండా, సమాజంలో అనేక నేరాలకు, తీవ్రమైన శాంతి భద్రతల సమస్యలకు దారి తీస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఉనికిని కనిపెట్టడంలో, వాటి అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కేవలం పోలీసులు, ప్రభుత్వాలే కాకుండా పౌరుల అప్రమత్తత, సామాజిక బాధ్యత ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. యువతలో నిరాశ, నిస్పృహలను దూరం చేసి.. వారిలో సానుకూల ఆలోచనలను పెంపొందించేందుకు సమాజం కృషి చేయాలన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం కోరారు.

# బోనం అంటే

బోనం తీసుడంటెనే ఆకాశమంత పండుగ. ఆడపడుచులకు కొండంత సంబురం, హైదరాబాద్ అంతా సందడి! ప్రతి గల్లీలో జాతర! బోనాల పండుగ వచ్చిందంటే చాలు పట్నంల నెల రోజులు దావత్ ఉంటది. ఇరుకు ఇండ్లల్ల ఉన్నా గంపెడంత ప్రేమతో దగ్గరోళ్లను పిలిచి, నిండు మనసుతోని పెద్ద పండుగ చేస్తరు. ఉట్టి రోజులల్ల



ఉత్తన్నం తిన్నా.. తల్లికి బోనమిచ్చినాక యాటలు కోసి, బగారన్నం వండుతరు. వచ్చిన చుట్టాలకు కడుపునిండా తిండి పెట్టి, హైదరాబాద్ అందాలను చూపెట్టి క్షేమంగ ఊరి బస్సు ఎక్కిస్తరు. హైదరాబాద్ వాళ్లకు పెద్ద పండుగైనా... పోయినేడు కరోనా వల్ల కాస్త చిన్నగనే చేసుకున్నరు! మరి ఈసారి ఆషాఢ మాసంలో హైదరాబాద్‌లో ఉండే సందడే వేరు. ఏ గల్లీలో చూసినా జనాలే కనిపిస్తుంటారు. పోతురాజుల ఆటలు, ఘటాల ఊరేగింపులు.. చూస్తుంటే మనసు పులకరించిపోతుంది. పెద్ద ఎత్తున పండుగ చేసుకోవాలి అనుకుంటున్నారు. ఈ రోజు గోల్కొండ జగదాంబ అమ్మవారి ఆలయంలో మొదలైన ఉత్సవాలు ఈ మూడు వారాలు హైదారాబాద్ డప్పు చప్పుళ్లతో మారుమోగుతుంది.

**ఎప్పుడు మొదలయ్యాయి?**

బోనాలు సమర్పించే సంస్కృతి తెలంగాణలో ఎప్పటినుంచో ఉంది. అయితే.. హైదరాబాద్‌లో 18వ శతాబ్దం నుంచి దీన్ని పెద్ద ఉత్సవంగా సామూహికంగా చేస్తున్నారు. 1813లో జంట నగరాల్లో మహమ్మారి వచ్చి చాలామందిని పొట్టనపెట్టుకుంది. అయితే.. ఇక్కడ వ్యాధి విజృంభించడానికి ముందే ఒక సైనిక బెటాలియన్ మన దగ్గరనుంచి మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి వెళ్లింది. ఆ బెటాలియన్‌లో పనిచేసే సురిటి అప్పయ్య.. వ్యాధి గురించి తెలుసుకుని.. ఉజ్జయినిలో ఉన్న మహంకాళి అమ్మవారిని వేడుకున్నాడు. ఆయన తిరిగి వచ్చేసరికి వ్యాధి తగ్గిపోయింది. దాంతో 1815లో ఆలయం కట్టించి, కలపతో చేసిన అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటినుంచే హైదరాబాద్‌లో బోనాల పండుగ మొదలైందని చెప్తుంటారు.

**ఆషాఢంలోనే ఎందుకు?**

ఆషాఢ మాసంలో కొత్తగా పెళ్లైన ఆడపిల్లలు తల్లిగారింటికి వెళ్తుంటారు. అలాగే అమ్మవారు కూడా పుట్టింటికి వస్తుందని నమ్మకం. అందుకే పుట్టింటికి వచ్చిన దేవతకు ఇష్టమైన భోజనం పెడుతుంటారు. దాన్నే బోనం అని పిలుస్తున్నాం. ఈ పండుగకు ఆడపిల్లలను పుట్టింటికి తీసుకొస్తారు. కొన్ని ప్రాంతాల్లో పండుగను పెద్ద పండుగ అని కూడా పిలుస్తుంటారు.

**బోనం అంటే ?**

ఆషాఢ మాసంలో తెలంగాణలోని చాలా గ్రామాల్లో బోనాల పండుగ చేసుకుంటారు. అంటే గ్రామదేవతలు అమ్మవార్లను పూజించి, వాళ్లకు ఇష్టమైన భోజనాన్ని నైవేద్యంగా పెడతారు. అంటే ఇది అమ్మవారికి భోజనం పెట్టే పండుగ. బోనం అంటే భోజనం అని అర్థం. కొత్త కుండలో అన్నం వండి, అమ్మవారికి భక్తితో సమర్పిస్తారు. బోనంలో అన్నంతోపాటు పాలు,పెరుగు, బెల్లం ఉంటాయి. బోనం కుండలను వేప రెమ్మలతో పసుపు, కుంకుమ, బియ్యప్పిండి ముగ్గులతో అందంగా అలంకరిస్తారు. దానిపై ఒక దీపం కూడా పెడతారు.

**పోతురాజు స్పెషల్ ఎట్రాక్షన్**

పోతురాజుని అమ్మవారి తమ్ముడిగా చెప్తుంటారు. హైదరాబాద్‌లో కొందరు పోతురాజు వేషం వేసుకుని, ముందుండి భక్తులను నడిపిస్తుంటారు. పోతురాజు వంటినిండా పసుపు పూసుకుని, కాళ్లకు గజ్జెలు, పెద్ద బొట్టుతో, చేతిలో కొరడా(ఈరకోల) పట్టుకుని భయంకరంగా ఉంటాడు. పోతురాజును రక్షకుడిగా కొలుస్తారు. ఈరకోలతో దెబ్బలు తిన్నవాళ్లకు మంచి జరుగుతుందని, వ్యాధులు తగ్గుతాయని నమ్ముతారు.

**గావు పట్టడం**

ఉగ్రరూపంలో ఉండే అమ్మవారు రక్తాన్ని చూసి శాంతిస్తుందని నమ్ముతారు. అందుకే పోతురాజులు అమ్మవారి ముందు మేక పీకను నోటితో కొరికి బలిస్తారు. అయితే.. ఈ ఆచారాన్ని ఇప్పుడు చాలా ప్రాంతాల్లో పాటించడంలేదు. మూగ జీవాలను అలా హింసించి చంపడం ఇష్టంలేని వాళ్లు వాటికి బదులుగా గుమ్మడికాయ, నిమ్మకాయలతో గావు పట్టిస్తున్నారు.

**బోనాల విందులు**

అమ్మవారికి బోనం సమర్పించిన తర్వాత.. ఇంటికొచ్చి నాన్‌వెజ్ వండుకుని తింటారు. ఎవరి స్థాయికి, బలగానికి తగ్గట్టు వాళ్లు దావత్ ఇస్తుంటారు. కొందరు మేకలు కోస్తే, ఇంకొందరు కోళ్లు కోస్తుంటారు. దాదాపు అన్ని ఇళ్లలో విందులో మందు తప్పనిసరిగా ఉంటుంది.

**ఘటం**

రంగం తర్వాత ఈ ఉత్సవం జరుగుతుంది. ఒక రాగి కలశాన్ని అమ్మవారిగా భావించి, అలంకరిస్తారు. దాన్నే ఘటం అని పిలుస్తారు. ముఖ్యంగా హరిబౌలిలోని అక్కన్న, మాదన్న ఆలయం నుంచి వచ్చే ఘటాన్ని ఏనుగు అంబారీపై ఊరేగిస్తారు. పక్కన గుర్రాల మీద అక్కన్న, మాదన్నల బొమ్మలను ఉంచుతారు. తర్వాత నయాపూల్‌లో నిమజ్జనంతో ఘటం కార్యక్రమం ముగుస్తుంది.

**తొట్టెలు :** బోనాల పండుగ సందర్భంగా దేవతకు తొట్టెలను సమర్పిస్తారు. రంగురంగుల కాగితాలతో తయారు చేసే ఈ తొట్టెలను అమ్మవారికి సమర్పిస్తే, ఆమె అందులో ఊయల ఊగుతుందని నమ్ముతారు. సంతానం లేనివాళ్లు అమ్మవారికి తొట్టెలు సమర్పిస్తే సంతానం కలుగుతుందనేది నమ్మకం.

**ఆచారాలు**

తెలంగాణ పల్లెల్లో దాదాపు వెయ్యేళ్ల నుంచి బోనాల పండుగ చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ పండుగలో కొన్ని ఆచారాలు ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. ఉదాహరణకు అమ్మవారికి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన నైవేద్యం పెడతారు. హైదరాబాద్‌లో ఉండే కొన్ని ఆచారాలు పల్లెటూళ్లలో ఉండవు.

**ట్రాన్స్ విమెన్** బోనాల పండుగలో ట్రాన్స్ విమెన్‌కి ఈ మధ్య ప్రయారిటీ బాగా పెరిగింది. కొన్నేళ్ల నుంచి ట్రాన్స్ విమెన్ చేత బోనాలు ఎత్తిస్తున్నారు. ఈ ఆచారం ఎప్పటినుంచో ఉన్నా.. తెలంగాణ వచ్చిన తర్వాత పెరిగింది. ఇప్పుడు పండుగలో ట్రాన్స్ విమెన్ ఒక భాగమైంది. చాలామంది ట్రాన్స్ విమెన్ శివసత్తులుగా మారారు. ఉత్సవాలప్పుడు బోనాలు ఎత్తుకోవడానికి ఉత్సవ కమిటీల వాళ్లు ట్రాన్స్ విమెన్‌ను అడుగుతున్నారు. అయితే.. ఈ సంస్కృతి ఇప్పుడిప్పుడే తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు వ్యాపిస్తోంది.

**శక్తిరూపాలకు బంగారు బోనం**

అమ్మవారికి బోనంతో పాటు చీర, గాజులు కూడా ఇస్తారు. చాలాచోట్ల రాగి బిందె లేదా మట్టి కుండలో బోనం సమర్పిస్తారు. కానీ ఈసారి సప్త మాతృక (ఏడుగురు అమ్మలు)లకు బంగారు పూత పోసిన బిందెలో బోనం, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. భక్తుల కొంగుబంగారంగా పేరొందిన ఈ శక్తిరూపాల ప్రత్యేకతలివి...

**గోల్కొండ జగదాంబ**

బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబ అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఆషాఢ

మాసం మొదటి ఆదివారం జగదాంబ తల్లికి బోనం అందిన తర్వాతే రాష్ట్రమంతటా బోనాల పండుగ మొదలవుతుంది. హైదరాబాద్ లోని పురాతన ఆలయం ఇది. కాకతీయుల కాలం నుంచి జోగులాంబ అమ్మవారు పూజలు అందుకుంటున్నారని చరిత్ర చెబుతోంది.

**బల్కంపేట ఎల్లమ్మ**

మహిమగల తల్లి బల్కంపేట ఎల్లమ్మను కాళీ మాత అవతారంగా పిలుస్తారు కూడా. ప్రతి ఏడాది బోనాల సందర్భంగా అమ్మవారికి పెళ్లి చేయడం ఈ గుడిలోనే కనిపిస్తుంది. అమ్మవారి విగ్రహం పది అడుగుల లోతులో ఉంటుంది. ఇక్కడి బావిలోని నీళ్లు అన్నిరకాల వ్యాధులను నయం చేస్తాయని భక్తుల నమ్మకం. ఈ గుడికి దక్షిణంలో పోచమ్మ ఆలయం ఉంటుంది. పోచమ్మ తల్లి ఈ గుడికి రక్షణగా ఉందని చెబుతారు కొందరు. బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ ని ద్రవిడ శిల్పకళతో పదిహేనో శతాబ్దంలో నిర్మించారు.

**జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లి**



సప్తమాతృకల్లో ఒకరైన లక్ష్మీదేవి ఈ గుడిలో సింహవాహినిగా పూజలు అందుకుంటోంది. ఈ అమ్మవారికి 'సంతాన లక్ష్మి' అనే పేరు కూడా ఉంది. అమ్మలకు అమ్మగా పిలిచే పెద్దమ్మ తల్లి ఒకప్పుడు గ్రామ దేవతగా ప్రసిద్ధి. ఈ గుడిలోని ధ్వజస్తంభం దగ్గర రూపాయి నాణేన్ని నిలబెడితే కోరికలు నెరవేరుతాయంటారు. బోనాల పండుగ, దసరా నవరాత్రి ఉత్సవాలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి.

**విజయవాడ కనకదుర్గమ్మ**

శక్తిరూపమైన కనకదుర్గకు మనవాళ్లు ప్రతి ఏడాది బోనం సమర్పిస్తున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారికి భాగ్య నగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల కమిటీ వాళ్లు బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

**సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి**

దాదాపు రెండొందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని సూరటి అప్పయ్య అనే భక్తుడు నిర్మించాడు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహంకాళీకి



ప్రతిరూపమే సికింద్రాబాద్ మహంకాళి. మొదట్లో కర్రలతో చేసిన మహంకాళి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రతి పౌర్ణమికి ఇక్కడ 'చండీ హోమం' నిర్వహిస్తారు. మహంకాళి బోనాల జాతరలో రంగం ఘట్టం చాలా గొప్పగా జరుగుతుంది.

**చార్మినార్ భాగ్యలక్ష్మి**

ఇక్కడి అమ్మవారిని లక్ష్మీ దేవిగా కొలుస్తారు. చారిత్రక కట్టడం చార్మినార్? దక్షిణ భాగంలో పవిత్రమైన రాయిని వందల ఏళ్ల క్రితమే ఏర్పాటు చేశారని, ఆ రాయి ఉన్న చోటే ఇప్పుడున్న భాగ్యలక్ష్మి గుడిని కట్టించారని చెబుతారు.

**లాల్ దర్వాజా సింహవాహిని**

బోనాల పండుగలో చివరి బోనం లాల్?దర్వాజాలోని సింహవాహిని అమ్మవారికి సమర్పిస్తారు. దాంతో బోనాల పండుగ ముగుస్తుంది. ఇక్కడ మహంకాళి అమ్మవారిని సింహవాహినిగా ఆరాధిస్తారు. మూసీ నది వరదల టైంలో అప్పటి నిజాం రాజు మీర్? ఉస్మాన్? ఆలీ ఖాన్? ఈ అమ్మవారికి చీర, బంగారు గాజులు సమర్పించారట.

**బోనాలకొస్తే బోలెడు చూడొచ్చు బిర్లా మందిర్**

హైదరాబాద్‌లో చాలా ఫేమస్. ఇక్కడ వేంకటేశ్వరస్వామి కొలువై ఉన్నాడు. రవీంద్రభారతి దగ్గర్లో ఉంటుంది. నౌబత్ పహడ్ అనే ఎత్తైన కొండ మీద పూర్తిగా పాలరాతితో ఈ టెంపుల్‌ని కట్టించారు. నిర్మాణ పనులు 1966లో మొదలై, 1976 లో పూర్తయ్యాయి. ఈ టెంపుల్ పక్కనే బిర్లా సైన్స్ సిటీ, ప్లానిటోరియం ఉన్నాయి. ఆలయం నుంచి చూస్తే హుస్సేన్ సాగర్, బుద్ధ విగ్రహం, అసెంబ్లీ, రవీంద్ర భారతి, లాల్ బహుదూర్ స్టేడియం, లుంబినీ పార్క్ కనిపిస్తాయి. 11 అడుగుల గ్రానైట్‌తో గర్భగుడిలోని స్వామివారి విగ్రహం చెక్కారు. ఇక్కడికి ప్రతిరోజూ ఎక్కడెక్కడినుంచో టూరిస్ట్‌లు, భక్తులు వస్తుంటారు.

**శ్యామ్ టెంపుల్**

ఈ టెంపుల్ కాచిగూడలో ఉంది. ఈ టెంపుల్‌ని శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి, శ్రీ అనంత సరస్వతి స్వామి 1996లో



ప్రారంభించారు. దీన్ని ముప్ఫై వేల చదరపు అడుగుల్లో కట్టారు. ఈ ఆలయంలో మూడు అంతస్తులు ఉన్నాయి. ఆలయ ఆవరణలో శ్రీ లక్ష్మీ నారాయణ, రాధాకృష్ణుల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ దేవుడిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా పూలు తీసుకుని వస్తారు. తొలి ఏకాదశి రోజున ఇక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయి.

**ఆంజనేయస్వామి దేవాలయం**

ఇది కర్మన్‌ఘాట్‌లో ఉంది. దీన్ని 12వ శతాబ్దంలో కట్టించారు. హైదరాబాద్‌లో చూడదగిన చారిత్రక ప్రదేశాల్లో ఇది కూడా ఒకటి. అప్పట్లో ఓ కాకతీయ సామంత రాజు వేటాడుతూ ఈ ప్రాంతానికి వచ్చాడు. ఒక చెట్టు కింద సేద తీరుతుండగా ఆ చెట్టు నుంచి రామ నామస్మరణ వినిపించింది. అదే రోజు రాత్రి ఆ రాజు కలలో రాముడు కనిపించి హనుమంతుడికి గుడి కట్టమన్నాడట.

**పూరీ జగన్నాథ్ టెంపుల్**

జగన్నాథుడు అంటే జగాన్ని ఏలేవాడు అని అర్థం. ఈ ఆలయం ఒడిశాలోని పూరిలో ఉంది. 2009లో అలాంటి ఆలయాన్నే హైదరాబాద్‌లో కూడా కట్టించారు. అది బంజారాహిల్స్‌లోని రోడ్ నెం. 12లో ఉంది. ఇక్కడికి ప్రతిరోజూ భక్తులు వస్తుంటారు. ఈ ఆలయం పూర్తిగా పూరిలోని ఆలయాన్ని పోలి ఉంటుంది. దీన్ని 3000 గజాల స్థలంలో కట్టారు. ఈ టెంపుల్ శిఖరం ఇక్కడ స్పెషల్ ఎట్రాక్షన్. దాదాపు 70 అడుగుల ఎత్తు ఉంటుంది. రెడ్ కలర్‌లో ఉన్న ఈ టెంపుల్‌ని శాండ్ స్టోన్‌తో కట్టారు. దీని నిర్మాణానికి వాడిన రాయిని ఒడిశా నుంచి తీసుకొచ్చారు. 60 మంది శిల్పులు ఆ రాళ్లను చెక్కారు. ఈ టెంపుల్‌లో లక్ష్మీదేవి, శివుడు, గణేషుడు, హనుమాన్, నవగ్రహాల విగ్రహాలు కూడా ఉన్నాయి. గర్భగుడిలో జగన్నాథస్వామి తన సన్నిహితులైన భలభద్రుడు, సుభద్రాదేవిలతో కలసి కొలువయ్యాడు.

**అష్టలక్ష్మీ ఆలయం**

ఇది కొత్తపేటలో ఉంది. దీన్ని దాదాపు ఐదు సంవత్సరాల పాటు కట్టారు. 1996లో నిర్మాణం పూర్తైంది. కంచి కామకోటి పీఠం వాళ్లు కట్టించారు. ఈ ఆలయంలో ఆదిలక్ష్మి, ఐశ్వర్యలక్ష్మి, సంతానలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు ఉన్నాయి. ఇక్కడికి ప్రతిరోజూ భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా ఇక్కడి వస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు నమ్ముతారు.

# భద్రాద్రి రామయ్యకు సరికొత్త వైభవం.. రూ.351 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు

భద్రాచలం రామయ్యకు సరికొత్త వైభవాన్ని తీసుకురానున్నారు. ఆలయ అభివృద్ధి పనులకు ఈనెల 27న శ్రీకారం చుట్టనున్నారు. భద్రాచలం దేవాలయ అభివృద్ధికి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.351 కోట్లు కేటాయించగా.. అత్యద్భుతంగా తీర్చిదిద్దనున్నారు. ఆలయ




పవిత్రత, వాస్తు, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని.. పునర్నిర్మాణ పనులు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగడానికి తావు లేదని హెచ్చరించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భద్రాచలం ఆలయానికి సరికొత్త వైభవాన్ని తెచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలోనే రూ.351 కోట్లతో భద్రాచలం అభివృద్ధి చేయనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా.. ఈ పనులకు జూన్ 27వ తేదీన అధికారికంగా శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే సంబంధిత అధికారులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాచలం అభివృద్ధిపై అధికారులు దృష్టిసారించారు. రామ భక్తుల మనోభావాలకు అనుగుణంగా.. ఆగమశాస్త్ర నియమాలను పాటిస్తూ అభివృద్ధి పనులు జరగనున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భద్రాచలం ఆలయ పూర్వ వైభవానికి, ఆధ్యాత్మికతకు ఎలాంటి భంగం కలగలకుండా.. సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించేలా రాతి నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాబోయే 200 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా భద్రాచలం దేవాలయాన్ని తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులపై సచివాలయంలో గురువారం దేవాదాయ శాఖ, భద్రాచలం ఆలయ అధికారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పేర్కొన్న గడువులోగా.. పనులన్నీ పూర్తి అయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. భద్రాచలంకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఈ ప్రాజెక్టును అమలు చేయాలని మంత్రి తేల్చి చెప్పారు. వచ్చే శ్రీరామనవమి నాటికి భద్రాచలంలో ముఖ్యమైన పనులు మొత్తం పూర్తి చేసేలా ఈ ప్రాజెక్టును పలు విభాగాలుగా విభజించారు. ఆ పనులన్నీ ఒకేసారి చేపట్టాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఆలయ సంప్రదాయ నిర్మాణ శైలి, ఆలయ పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా పనులు చేయాలని సూచించారు.

# EHS: జులై 15 నుంచి మీకు ఈ కొత్త రూల్ వర్తిస్తుంది!



హైదరాబాద్, జనసమయం విలేకరి: తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఉద్యోగుల ఆరోగ్య పథకం' (EHS) అమలుకు రంగం సిద్ధం చేసింది. ఈ పథకాన్ని జులై 15వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS) కె.రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ (EHCT) తొలి సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు శాఖల ఉన్నతాధికారులతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్త మార్గదర్శకాలపై కసరత్తు పథకం అమలుకు సంబంధించి సమగ్రమైన మార్గదర్శకాలను వచ్చే వారంలోగా జారీ చేయనున్నట్లు సీఎస్ వెల్లడించారు. గతంలో ఉన్న లోపాలను సవరించి, వైద్య సేవలను మరింత వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా, భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే, ఈహెచ్ఎస్ కోసం ఒక్కరి నుంచి మాత్రమే చందా వసూలు చేయాలని ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. గత నెలలో ఇద్దరి నుంచి అదనంగా కట్ అయిన సొమ్మును కూడా తిరిగి చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

అదనపు సౌకర్యాల కోసం ఉద్యోగ సంఘాల విన్నపం ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు పలు ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచారు. ప్రస్తుతం చికిత్సకు ఉన్న గరిష్ఠ పరిమితి రూ. 2 లక్షలను రూ. 5 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సలను పథకంలో చేర్చాలని, అలాగే ఆయుర్వేద చికిత్సలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. గతంలో 1885 వ్యాధులకు వర్తించిన ఈ పథకాన్ని మరిన్ని వ్యాధులకు విస్తరించాలని, ఎక్కువ సంఖ్యలో కార్పొరేట్ ఆసుపత్రులను ఎంపిక చేయాలని కోరారు. చికిత్సానంతరం బిల్లుల చెల్లింపు ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని, 15 రోజుల్లోగా చెల్లింపులు జరగాలని వారు సూచించారు.

త్వరలో ప్యాకేజీ రేట్లపై స్పష్టత వచ్చే వారం రోజుల్లో ఆసుపత్రుల యాజమాన్యాలు, ఆరోగ్యశాఖ అధికారులు మరియు ట్రస్ట్ సభ్యులతో మరో దఫా సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో ఆసుపత్రుల జాబితాను ఖరారు చేయడంతో పాటు, ప్యాకేజీ రేట్లపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశంలో పదవీ విరమణ పొందుతున్న సీఎస్‌ను ఉద్యోగ సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.

(4) రాజ్యాంగం (నలభై రెండవ సవరణ) చట్టం, 1976, (తేదీ 3-1-1977) ద్వారా చేర్చబడింది మరియు రాజ్యాంగం (నలభై నాలుగవ సవరణ) చట్టం,1978 (తేదీ 20-6-1979 నుండి అమలులోకి వచ్చింది) ద్వారా తొలగించబడింది.

ఆర్టికల్ 78 రాష్ట్రపతికి నసమాచారము అందజేయుట మొదలగు వాటి విషయంలో ప్రధానమంత్రి కర్తవ్యాలు ప్రధానమంత్రి–

(ఎ) యూనియను వ్యవహారాలలో పరిపాలనకు సంబంధించి మంత్రిమండలి తీర్మానములన్నింటినీ, శాసన నిర్మాణ ప్రతిపాదనలను రాష్ట్రపతికి తెల్పుటు

(జ) పై రెలడు అంకాలపై రాష్ట్రపతి తనంతటతానుగా కోరునట్టి యూనియను వ్యవహారముల పరిపాలనకు సంబంధించిన మరియు శాసన నిర్మాణ ప్రతిపాదనలకు సంబంధించిన నమాచారములను ప్రధానమంత్రి ఎప్పటికప్పుడు రాష్ట్రపతికి తెలియజేయుట

(సి) ఏ విషయమైన ఒక మంత్రి నిర్ణయించి మంత్రి మండలి పరిశీలించని యెడలు మంత్రి మండలి పరిశీలనకు సమర్పించవలసిందిగా రాష్ట్రపతి కోరినచో ఆ విషయమును మంత్రి మండలికి సమర్పించుట ప్రధానమంత్రి కర్తవ్యమై వుండును.

2వ అధ్యాయము

పార్లమెంటు లేక చట్ట సభ

(పార్లమెంట్)

సాధారణ విషయాలు (జనరల్)


ఆర్టికల్ 79 : పార్లమెంటు ఏర్పాటు :–భారతదేశమునకు పార్లమెంటు ఉండవలెను పార్లమెంటు "రాష్ట్రపతి" లోనూ "రాజ్యసభ," "లోకసభో"గా పిలువబడు రెండు సభలతోనూ కూడి యుండును.

ఆర్టికల్ 80 : రాజ్యసభ ఏర్పాటు

(రాష్ట్ర మండలి) :– (1) రాజ్యసభ –

(ఎ) క్లాజు (3) లోని నిబంధనలను అనుసరించి రాష్ట్రపతి నామినేటు చేసిన 12 మంది సభ్యులతోనూ; మరియు

# భారత రాజ్యాంగం




(బి) రాష్ట్రముల, కేంద్రపాలిత ప్రాంతముల ప్రతినిధులైన 238కి మించని సభ్యులతోనూ కూడియుండును.రి 1974 రాజ్యాంగ (35వ సవరణ) చట్టం ద్వారా సవరి ఆర్టికల్ 81

యూనియను

(2) రాజ్యసభలో రాష్ట్రముల, ఠికేంద్రపాలిత ప్రాంతములరి ప్రతినిధులతో భర్తీ చేయవలసివున్న సీట్లు, ఈ విషయమై 4వ షెడ్యూలులో పొందువరచిన నిబంధనలు అనుసరించి కేటాయించవలెను.రాజ్యాంగ (7వ సవరణ) చట్టం, 1956 ద్వారా చేర్చబడిందిరి

(3) క్లాజు (1) లోని నబ్–క్లాజు (ఎ) క్రింద రాష్ట్రపతి నామినేటు చేయు సభ్యులు, ఈ క్రింది విషయాలలో విశేష జ్ఞానము, లేక వ్యవహారిక అనుభవము కలిగిన వ్యక్తులై వుండవలెను. అవేవనగా సాహిత్యం, సైన్సు, కళలు, సాంఘిక సేవ.

(4) రాజ్యసభకు, ప్రతి రాష్ట్ర శాసనసభలో ఎన్నిక కాబడిన సభ్యులు, ఏకల అంతరణీయ వోటు ద్వారా అనుపాతిక, ప్రాతినిధ్య పద్ధతి ననుసరించి (in accordance with the system of proportional representation by means of a single transferable vote) 5 ప్రతినిధులను ఎన్నుకోవలెను.

(5) రాజ్యసభకు, శికేంద్రపాలిత ప్రాంతాలరి ప్రతినిధులను, పార్లమెంటు శాసనము ద్వారా విహితపరచు (Prescribe) రీతిలో ఎంపిక చేసుకోవలెను.

రాజ్యాంగ (7వ సవరణ) చట్టం,1956 ద్వారా భర్తీ చేయబడిందిరి

ఆర్టికల్ 81 : లోక్ సభ కూర్పు :- (1) 331వ ఆర్టికలులోని నిబంధనలకు లోబడి,

లోక్సభ.

(ఎ) రాష్ట్రములలోని ప్రాదేశిక నియోజకవర్గాల నుండి ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నికైన అయిదు వందల ముప్పై (530) మందికి మించని సభ్యులతోనూ, మరియు

(బి) పార్లమెంటు శాసనం ద్వారా. నిబంధించునట్టి రీతిలో ఎంపిక చేయబడిన కేంద్రపాలిత ప్రాంతములకు ప్రాతినిధ్యమిచ్చు ఇరవైమందికి (20) మించని సభ్యులతోనూ ఏర్పడవలెను.

(2) క్లాజు (1) లోని నబ్-క్లాజ్ (ఎ) వయోజనములకు గాను,

(ఎ) ఒక రాష్ట్రపు సీట్ల సంఖ్యకు, దాని జనాభాకు గల నిష్పత్తి, అచరణీయమైనంత మేరకు అన్ని రాష్ట్రములకు ఒకే రీతిగా ఉండునట్లు, లోక్ సభలోని సీట్ల సంఖ్య, ప్రతి రాష్ట్రమునకు కేటాయించవలెను, మరియు

(బి) ప్రతి ప్రాదేశిక వర్గపు జనభా సంఖ్యకు ఆ నియోజక వర్గమునకు కేటాయించబడిన స్థానముల సంఖ్యకు మధ్య నిష్పత్తి, ఆచరణీయమైనంత మేరకు రాష్ట్ర మంతటను (Territorial Constituencies) విభజించబడవలెను:

అయితే, ఏదేని రాష్ట్రమునందలి జనాభా ఆరు మిలియన్లకు మించనంతకాలం, ఆ రాష్ట్రమునకు లోకసభ సీట్లను కేటాయించు నిమిత్తం, ఈ క్లాజులోని నబ్-క్లాజు (ఎ) లోని నిబంధనలు వర్తించవు.

(3) ఈ ఆర్టికలులో 'జనాభా' అంటే సంబంధించిన అంకెలు ప్రచురించబడినట్టి కట్టకడపటి జనగణనలో నిర్ధారించబడినట్టి జనాభా అని అర్థం.

కొనసాగరాదు. నదరు అయిదు సంవత్సరాల కాలావధి ముగిసిన మీదట. అ సభ తనంతటకు తానుగా రద్దగును. రాజ్యాంగం (44వ సవరణ) చట్టం, 1978 ద్వారా, 20-6-1979నుండి అమలులోకి వచ్చే విధంగా మార్చబడిందిరి

అయితే, సదరు కాలావధికి అత్యయిక స్థితి ప్రకటన అమలో వున్నప్పుడు ఒక్కొక్కసారికి సదరు ప్రకటన అమలు ఆగిపోయిన తరువాత ఆరు నెలలకు మించకుండునట్లు పార్లమెంటు శాసనము చేయుట ద్వారా పొడిగించవచ్చును. ఒక సంవత్సరమునకు మించకుండా

ఆర్టికల్ 84: పార్లమెంటు సభ్యులుగా వుండుటకు అర్హతలు:-ఏ వ్యక్తియైనను, పార్లమెంటు సభ్యుడుగా నియమించబడుటకు ఈ క్రింది అర్హతలు కలిగివుండవలెను.

(ఎ) భారతదేశ పౌరుడై యుండవలెను, మరియు ఎలెక్షను కమీషను, ఈ విషయంలో అధికార మిచ్చిన ఎవరేని వ్యక్తి సమక్షంలో ఈ ప్రయోజనం నిమిత్తం 3 వ షెడ్యూలులో వున్న నమూనా ప్రకారం ప్రమాణము లేదా ప్రతిజ్ఞ చేసి దానిపై సంతకము చేయవలెను.)

1963 రాజ్యాంగ (16వ సవరణ) చట్టం ద్వారా మార్చబడిందిరి

(బి) రాజ్యసభ సీటు విషయంలో 30 సంవత్సరాలకు తక్కువ వయస్సు కలిగి వుండరాదు. లోక్ సభ సీటు విషయంలో 25 సంవత్సరాలకు తక్కువ వయస్సు కలిగి వుండరాదు.

(సి) పార్లమెంటు చేసిన శాసనము ద్వారా లేదా క్రింద ఈ విషయంలో నిర్ణయించబడునట్టి ఇతర అర్హతలు కలిగివుండవలెను.

ఆర్టికల్ 85 : పార్లమెంటు సమావేశములు, నిరవధిక వాయిదా, రద్దు చేయుట Prorogation and Dissolution) :-(1) రాష్ట్రపతి, ఎప్పటికప్పుడు తాను యుక్తమని భావించునట్టి సమయమునందు, స్థలము నందు సమావేశమగుటకు పార్లమెంటులోని ప్రతి సభను, ఆహ్వానించవలెను. అయితే, ఒక సమావేశములోని కట్టకడపటి సిట్టింగుకు దాని మరుసటి సమావేశములోని మొట్టమొదటి సిట్టింగుకై నియమితమైన తేదీకి మధ్య ఆరు నెలలకు మించి అంతరం (తేడా) వుండరాదు.

(2) రాష్ట్రపతి, ఎప్పటికప్పుడు
వేయవచ్చును; (ఎ) ఆ సభలను లేదా ఏదేని సభను నిరవధికంగా వాయిదా (Prorogue)
(బి) లోక్సభను రద్దు (Dissolve) చేయవచ్చును.
1951 రాజ్యాంగ (మొదటి సవరణ) చట్టం ద్వారా మార్చబడిందిరి
ఆర్టికల్ 86:సభలలో ప్రసంగించడానికి, వాటికి సందేశములు పంపడానికి రాష్ట్రపతి హక్కు :
(1) రాష్ట్రపతి పార్లమెంటులోని ఏ సభలోనైనను లేదా రెండు సభల ఉమ్మడి సమావేశములో గాని ప్రసగించవచ్చును. అందుకొరకు హాజరు కావలసిందిగా ఉభయ సభలలోని సభ్యులను కోరవచ్చును.
(2) రాష్ట్రపతి, పార్లమెంటులోని ఏదేని సభకు, అందులో పెండింగులోవున్న ఏదేని బిల్లును గురించిగాని, ఇతర న విషయమైగాని విషయమైగాని సందేశములు పంపవచ్చును. ఏ నభకు అట్టి సందేశము
ఆర్టికల్ 91
పంపబడిందో ఆ నభ. సందేశములో పరిశీలించవలసిందిగా అపేక్షించబడిన విషయమును వీలైనంత త్వరగా పరిశీలించవలెను.
ఆరికల్ 87 రాష్ట్రపతిచే, ప్రత్యేక ప్రసంగము
(Special address by the President)
ప్రారంభంలోనూ మరియు ప్రతి సంవత్సరము పారమెంటులోని రెండు సభల సమావేశవు మొదటి :-(1) లోక్సభకు ప్రతి సాధారణ ఎన్నిక జరిగిన తరువాత మొదటి సమావేశము రోజున ఉమ్మడి సమావేశంలో ప్రత్యేక ప్రసంగము చేసి, సభను పిలుచుటకు గల కారణాలను పార్లమెంటుకు తెలువవలెను.
(2) రాష్ట్రపతి ప్రసంగంలో పేర్కొనబడిన విషయాలను చర్చించుటకై సమయము కేటాయించుటకు ఉభయ సభల కార్యవిధానాలను క్రమబద్ధం చేయు నియమాల ద్వారా నిబంధనలు చేయవలెను.
ఆర్టికల్ 88 : సభల విషయంలో, మంత్రులకు, అటార్నీ జనరలుకు హక్కులు -ప్రతి మంత్రి, అటార్నీ జనరలు, ఏదేని సభలో లేదా నభల ఉమ్మడి సమావేశంలోగాని, లేదా ఏ కమిటీలో నియమించబడివున్నాడో ఆ కమిటీ సమావేశములలో ప్రసగించవచ్చును. అయితే ఈ ఆర్టికలు దృష్ట్యా, ఓటు హక్కు కలిగివుండదు.
పార్లమెంటు అధికారులు
(పార్లమెంట్ అధికారులు)
ఆర్టికల్ 89 : రాజ్యసభ ఛైర్మను. డిప్యూటీ ఛైర్మను :-(1) భారత ఉపరాష్ట్రపతి పదవి రీత్యా రాజ్యసభ ఛైర్మనుగా ఉండవలెను.
(2) రాజ్యసభ, వీలైనంత త్వరితంగా సభలోని సభ్యులలో ఒకరిని వైస్ ఛైర్మనుగా ఎన్నుకొనవలెను. డిప్యూటీ ఛైర్మను వదవి ఖాళీ అయినప్పుడెల్లను, నభ మరొక సభ్యుని డిప్యూటీ ఛైర్మనుగా ఎంపిక చేయవలెను.
ఆర్టికల్ 90 : డిప్యూటీ ఛైర్మను పదవిని ఖాళీ చేయుట, రాజీనామా ఇచ్చుట, పదవి నుండి తొలగించబడుట :- రాజ్యనభ డిప్యూటీ ఛైర్మనుగా ఉన్న సభ్యుడు
(ఎ) రాజ్య సభలో తన సభ్యత్వము కోల్పోయినచో, పదవి నుండి విరమించవలెను;
(బి) ఛైర్మనుకు తన సంతకముతో కూడిన రాజీనామా లేఖను పంపుట ద్వారా ఎప్పుడైనను తన పదవికి రాజీనామా చేయవచ్చును;
(సి) సభలో అప్పుడున్న సభ్యులందరిలో మెజారిటీ సభ్యులు పాస్ చేసిన సభా తీర్మానము ద్వారా వదవి నుండి తొలగించబడవచ్చును. అయితే, క్లాజు (సి) క్రింద తీర్మానమును దానిని ప్రస్తావించవలెనను ఉద్దేశము కలదన్న నోటీసును ఇచ్చిన తదనంతరము, 14 రోజులు గడిచిన తరువాత మాత్రమే ప్రస్తావించవలెను.
ఆర్టికల్ 91 : ఛైర్మను, పదవి కర్తవ్యములు చేపట్టుటకు లేదా ఛైర్మనుగా వ్యవహరించుటకు డిప్యూటీ ఛైర్మను లేదా ఇతర వ్యక్తికి అధికారం : (1) ఛైర్మను పదవి ఖాళీగా వున్నప్పుడు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాలి

## పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిశోర్ జిల్లా యంత్రాంగానికి దిశా నిర్దేశం

**(మహబూబ్‌నగర్, జన సమయం ప్రతినిధి)**

మహబూబ్ నగర్, ప్రభుత్వ ప్రాధాన్యత సంక్షేమ పథకాలను, అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల ఆకాంక్షలను, సమస్యలు పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రత్యేక అధికారి,పంచాయితీ రాజ్,గ్రామీణాభి వృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఎం. దాన కిశోర్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో ప్రభుత్వం 10 థీములతో షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం కావడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలో విజయవంతంగా అమలు చేసినందుకు జిల్లా యంత్రాంగం ను అభినందించారు. ప్రజల ఆకాంక్షల మేరకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం లక్ష్యం నెరవేర్చేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా వివిధ శాఖలు చేపట్టిన కార్యక్రమాల్లో,గ్రామ,వార్డ్ సభల సందర్భంగా గుర్తించిన ప్రజల సమస్యలు,మౌలిక వసతుల కల్పన సమస్యలు,పరిష్కారం చేసిన వాటి వివరాలు,పెండింగ్ లో ఉన్నవి పరిష్కారం కు కార్యచరణ రూపొందించి ప్రణాళిక,ఆర్థిక అవసరాల అంచనా వేయాలని అన్నారు..నిధులతో సంబంధం లేనివి తక్షణం పరిష్కరించాలని అన్నారు కేటగిరి వారిగా ప్రతి శాఖ సమస్య గుర్తించి వాటిని విధంగా పరిష్కారం చేయుటకు కావల్సిన వనరులు గుర్తించాలని,నిధులు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వం కు పంపాలని అన్నారు.ప్రతి శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఫలితాలు సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలు లేని చోట ఈ.జి.ఎస్ కింద మంజూరు చేసి వచ్చే 9 నెలల్లో భవనాలు పూర్తి చేయాలని ఆయన సూచించారు .కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను నిర్మాణం చేయాలని డి.ఆర్.డి.ఓ కు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ తగు చర్య తీసుకోవాలని,ప్లాస్టిక్ తో కార్పొరేషన్



పరిధిలో రోడ్డు నిర్మాణం చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ప్రతి శాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సాధించిన ఫలితాలు,విజయ గాథలు,ఉత్తమ,వినూత్న పద్ధతులపై 15 రోజుల్లో బుక్ లెట్ రూపొందించాలని ఆయన సూచించారు. .ఇందుకు ప్రతి శాఖ అధికారి చొరవ చూపి తాము సమస్యల పరిష్కారానికి అనుసరించిన వినూత్న పద్దతులు నమోదు చేయాలని అన్నారు.జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఎస్.ఎచ్.జి.మహిళలకు నిర్వహించిన ప్రత్యేక హెల్త్ క్యాంపు లలో పరీక్షల్లో వచ్చిన రిపోర్ట్ లు పరిశీలించి వారికి గల సమస్యలు పరిష్కారం చేయాలని డి.ఆర్.డి.ఓ కు సూచించారు. ఆర్.బి.ఎస్. కె. ద్వారా పాఠశాలలు,గురుకుల పాఠశాలలలో హెల్త్ క్యాంపులు,గ్రామాల్లో మహిళలకు నిర్వహించిన వైద్య శిబిరాల్లో గుర్తించిన అనీమియా,డయాబెటిస్,గైనిక్,కంటి సంబంధిత సమస్యలు పరిశీలించి వారికి అందరికీ కావలసిన వైద్యం అందించాలని అన్నారు. ఫార్మా కంపెనీ లతో మాట్లాడి సి.ఎస్.ఆర్ నిధులతో కంటి సంబంధిత వ్యాధులున్న వారికి అవసరమైన మందులు,కళ్లద్దాలు అందించాలని సూచించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలనుండి వచ్చి చదువుకుంటున్న బాలికలకు హాస్టళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ కొత్త వెహికల్ పాలసీ: ఈవీలకు జీరో రోడ్ ట్యాక్స్, 2028 తర్వాత పెట్రోల్ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్

ప్రపంచంలోనే కాలుష్యం తీవ్రత ఎక్కువగా ఉన్న రాజధాని నగరాల్లో ఢిల్లీ ముందు వరుసలో ఉంటుంది. శీతాకాలంలో ఢిల్లీ గాలి విషతుల్యంగా మారిపోయి.. జనం ఊపిరి పీల్చుకోవడానికి కూడా భయపడే పరిస్థితి నెలకుంటుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీని కాలుష్యరహితంగా మార్చేందుకు అక్కడ బీజేపీ ప్రభుత్వం నడుం బిగించింది. ఇందుకోసం కొత్త వాహన



విధానం తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉంది. తాజాగా, ఈవీ పాలసీకీ సీఎం రేఖా గుప్తా నేతృత్వంలోని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశ రాజధానిలో కాలుష్య నియంత్రణ చర్యలలో భాగంగా విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ‘ ఢిల్లీ ఈవీ పాలసీ 2026 ’కు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ విధానం... 2030 మార్చి 31 వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు. కొత్త పాలసీ ద్వారా రాబోయే నాలుగేళ్లలో పౌరులకు దాదాపు రూ. 15,000 కోట్ల మేర ప్రయోజనాలు చేకూరుతాయని ముఖ్యమంత్రి వివరించారు. ఇందులో భాగంగా నేరుగా రూ. 7 వేల కోట్లతో ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. మరో రూ. 8 వేల కోట్లను పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాల రూపంలో అందజేయనుంది.

లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) తరంజిత్ సింగ్ సంధు ఆమోదం తర్వాత ఈ కొత్త వాహన విధానం అధికారికంగా అమల్లోకి రానుంది. పాలసీలో భాగంగా, జనవరి 1, 2027 నుంచి దేశ రాజధానిలో కొత్త పెట్రోల్ లేదా సీఎన్జీ ఆటోల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా నిలిపివేస్తారు. కేవలం ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు మాత్రమే అనుమతి ఉంటుంది. అదేవిధంగా, ఏప్రిల్ 1 2028 నుంచి పెట్రోల్, సీఎన్జీ టూవీలర్ల రిజిస్ట్రేషన్లను కూడా నిలిచిపోనున్నాయి. ఇక, కొత్త విధానం కింద ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలుదారులకు 100 శాతం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది. రూ. 30 లక్షల లోపు ఎక్స్-షోరూమ్ ధర ఉన్న కార్లకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. రూ.30 లక్షలు దాటితే సుంకాలను మాత్రం చెల్లించాల్సి ఉంటుంది. బైక్‌లు, ఆటో రిక్షాలు, కార్లు, తేలికపాటి సరకు రవాణా ట్రక్కులు, గ్రామీణ సేవా వాహనాలు సహా అన్నింటికీ ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రత్యక్ష కొనుగోలు సబ్సిడీలకు కూడా భారీగా నిధులు కేటాయించారు. ఈవీల కొనుగోలును ప్రోత్సహించడమే కాకుండా.. పాత వాహనాల తుక్కు (స్క్రాప్), ఛార్జింగ్ పాయింట్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారిస్తుందని ఆమె తెలిపారు. ఈ పాలసీ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మంత్రులు పంకజ్ కుమార్ సింగ్, ఆశిష్ సూద్, మంజిందర్ సింగ్ సిర్సాలను ఆమె అభినందించారు.



# అంపశయ్య

## సాహిత్యం



నువ్వు నా గుండె తలుపుల్ని తట్టినప్పుడు కరెన్సీనీ, కీర్తినీ కాక్టైల్ చేసుకుని తాగుతున్నాను.
ఆడపిల్లల మీదా, గుర్రప్పందాల మీదా రీసెర్చ్ చేస్తున్నాను.
వైట్ కాలర్ లేబరర్స్లో వెర్రిక్రేజ్ పెంచుకున్నాను.
వీధి మేధావిగా పేరు తెచ్చుకున్నాను. అలాంటప్పుడొచ్చి నీకు కాల్షిట్ ఇవ్వ లేదంటే ఎలా చెప్పు?
అప్పుడెప్పుడో అమాయకపు చక్రవర్తిగా వున్నప్పుడు నీతో రాత్రీ పగలూ తిరిగిన మాట వాస్తవమే ఆరోజులే వేరు.
అమ్మతో చెప్పకుండా, అన్నమైనా ముట్టకుండా
నీ వెంటే తిరిగే వాణ్ణి.
ఎక్కడ చూసినా మనమిద్దరమే కదా! సముద్రపు వొడ్డున వెన్నెల కుండపోతగా కురుస్తున్నప్పుడు కావాలని తడిసి ముద్దయి మనం గాఢంగా కౌగలించుకోలేదూ!
ప్రియాతి ప్రియమైన కవితా!
నన్ను వెతుక్కొని చాలా సార్లు వచ్చావని విన్నాను.
వెండి కెరటాలు గట్టెక్కి గుండెలు బాదుకొని విలపిస్తోంటే వెళ్ళి ఓదార్చింది. మనమిద్దరమే కదా! తూరుపు దిబ్బ మీద ప్రకృతి సూర్యుణ్ణి ప్రసవిస్తోంటే మంత్రసాని పనులు చేసింది మనం కాదూ?
తర్వాత తర్వాత, నాకా వయసొచ్చింది. అమాయకత్వం పోయి అతి తెలివొచ్చింది.
నువ్వు పరాయి దానిలా కనిపించావ్ నీకు గుర్తుందో లేదో–ఒక్కోసారి నువ్వు పలకరించినా నాకు మాట పెగలేది కాదు. అప్పటికే నేను–సెక్స్ పుస్తకాల్లో శరీరాల్ని చదువుతున్నాను. తీపి పెరిగిన బతుకులోకి నేరాభిరుచిని ఇన్సులిన్లా ఇంజెక్ట్ చేసుకుంటున్నాను. భయాన్నీ, నేరాన్నీ మిళితం చేశాను.
అద్భుతంగా వుంది ప్రపంచానికి పట్టించేశాను అది నా మేను మీద పూలు చల్లింది మనసు వాల్చి నిద్రపోయాను.
సరిగ్గా అప్పుడే వచ్చి నా నాసికారంధ్రాలలో జీవవాయువు ఊదావ్ తియ్యని బాధ
గర్భస్త శిశువులా ముడుచుకున్నాను. అంతా నిద్రలోనే కలలో ముఖాల్ని పోల్చుకునేంత కాంతి లేదు.
రాని మెలకువలో పోని భ్రమవు నువ్వు, నిజానికి, నిజానివే నువ్వు.
ఏం లాభం?
ఉరకలు వేసే కోరికలు నీవి. నేలబారు పాటలు నావి.
నీకు స్వీట్ డ్రీమ్స్. నాకు నైట్ మేర్స్.
నీ కోసం శాపగ్రస్తుడిలా నిరంతరం పీడకలల్నే కంటున్నాను.
నాకు కల నిజం, జీవితం భ్రమ
ఈ మధ్య నువ్వు మాటిమాటికీ గుర్తొస్తున్నావ్
నిన్ను పగలు కలవలేక పోతున్నాను.
దేవతవు నువ్వు
ఎప్పుడూ నవయవ్వనివే. కానీ నేను
నటించి నటించి నీరసించి పోయాను.
కీర్తి తాగి తాగి కృశించి పోయాను.
మనిద్దరి సంగమం అసాధ్యమసాధ్యం.
మనిద్దరిదీ

అగ్నీ, ఆజ్యాల విరహానురాగం
మనం దహించుకు పోయే చోట పెట్టే
శిలాఫలకం మీద
ఈ మాటలే రాయాలన్నది నా వీలునామా:
'అమాయకత్వం, కవిత్వం–
ఈ రెండే భూమ్మీద దొరికే అరుదైన వజ్రాలు'

– పంచమ వేదం నుండి

**సతీష్ చందర్**

ప్రముఖ సంపాదకులు

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

## బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు



మహబూబ్ నగర్, ప్రతినిధి : మహబూబ్ నగర్ బీసీ సమాజ్ మరియు బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో విద్యా హక్కు చట్టం అమలు మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగెం సూర్యారావు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు చదువుకొని భవిష్యత్తులో ముందుకు పోయే విధంగా కృషి చేయాలని కోరారు. సమాజంలో 90 శాతం ఉన్న అణగారిన వర్గాల పక్షాలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోయే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని విద్యావ్యవస్థలో సమూలమైన మార్పు రావాలని విద్యార్థులు మేలుకున్నప్పుడే తమ హక్కులు సాధించుకోవచ్చు అన్నారు. బీసీలలోని అన్ని కులాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించుకోవాలని అప్పుడే వ్యవస్థలో మన కనుగుణంగా మార్పులు చేసుకోవచ్చని సూర్యారావు సూచించారు. బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టానికి సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కమిటీలు వేసుకొని మండలాల వారిగా గ్రామాల వారిగా పోరాడుతామన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్కూల్లో 25% సీట్లు ఇచ్చే విధంగా అవగాహన కల్పించి వారి పక్షాన నిలుస్తామన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో పాత పద్ధతిని అవలంబించాలని కొత్త జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పూర్తిగా నీరు కార్చే విధంగా ప్రభుత్వం ముందుకెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో ఉద్యమ రూపంలో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ గౌరవ అధ్యక్షుడు శివార్చక విజయ్ కుమార్, బీసీ జెఎసి అధ్యక్షుడు బెక్కెం జనార్ధన్, కుమ్మరి సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ జేఏసీ నాయకులు సారంగి లక్ష్మీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మున్నూరు జైపాల్ , బహుజన టీచర్స్ నాయకులు చెన్నయ్య, కృష్ణయ్య, విద్యార్థి సంఘాల నాయకులు భరత్ , నరసింహ బీసీ సంఘాల నాయకులు జుర్రు నారాయణ యాదవ్, మల్లయ్య ,సర్పంచ్ ఈశ్వర్, వెంకటస్వామి,సత్యశిలసాగర్, రాజేంద్ర గౌడ్ బీసీ సమాజ్ నాయకులు నరసింహ,రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రోజూ ఇవి రెండు నోట్లో వేసుకోండి ఈ సమస్యలన్నీ పరార్..!!

ఆరోగ్యం

లవంగాలు రుచికే కాదు, ఆరోగ్య పరంగానూ ప్రయోజనాలు అందిస్తాయి. అనేక వ్యాధులను నయం చేయటంలో మేలు చేస్తాయి. రోజూ కేవలం 2 లవంగాలు నమలడం వల్ల అనేక ఆరోగ్య పరమైన లాభాలు ఉన్నాయి. పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ దీనిలో ఉంటాయి. అందుకే వీటిని పోషకాల పవర్‌హౌజ్ అని అంటారు. కొన్ని ఆరోగ్య సంబంధిత సమస్యలను వదిలించుకోవాలనుకుంటే, లవంగాలను ప్రత్యేక పద్ధతిలో తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది.




రోజుకి రెండు లవంగాలు తింటే శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. లవంగాల్లో పలు ఔషధ గుణాలు ఉన్నాయి. లవంగాలలో వాపును తగ్గించే గుణాలను అధికంగా కలిగి ఉండటం వల్ల ఆర్థరైటిస్ వంటి సమస్యల వల్ల వచ్చే వాపును తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. లవంగాల్లో యూజినాల్ ఎక్కువగా ఉండటం వల్ల డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా సహాయపడుతుందని నిర్ధారించారు. రోజువారీ ఆహారంలో భాగంగా వీటిని చేర్చుకోవడం వల్ల మంచి ఆరోగ్య ఫలితాలను పొందవచ్చుని నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో సీ విటమిన్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, వాపు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. రోజూ ఉదయం లేదా సాయంత్రం లవంగాలు మరిగించిన నీటిని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

లవంగాలు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చిగుళ్ల నొప్పి కూడా తగ్గడమే కాకుండా నోటి దుర్వాసనను అడ్డుకుంటుందని చెబుతున్నారు. ఇది నోటిలోని బాక్టీరియాతో పోరాడటానికి కూడా సహాయపడుతుందని వివరిస్తున్నారు. నిపుణుల సూచనలు అదే విధంగా లవంగాలు జీర్ణక్రియను ప్రోత్సహించే సహజ జీర్ణ లక్షణాలను కలిగి ఉంటాయి. లవంగం రోజు తీసుకోవడం వల్ల వివిధ రకాల జీర్ణ సమస్యలకు చికిత్స చేయడంతో పాటు జీర్ణక్రియను సులభ తరం చేస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. లవంగాలలోని యూజినాల్, ఫ్లేవనాయి డ్లు వంటి సమ్మేళనాలు ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని డయాబెటిస్ రీసెర్చ్ జర్నల్?లో ప్రచురితమైన అధ్యయనం ద్వారా తెలుస్తోంది. ఇవి గ్లూకోజ్ శోషణ తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో దోహదపడుతుందని తెలిపారు. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు లవంగాలను రోజూ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. లవంగాలలోని యూజినాల్ కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు, విష పదార్థాలను తొలగించడం ద్వారా కాలేయ పనితీరును మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక, లవంగం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి తోడ్పతుంది. కొలెస్ట్రాల్ స్థాయి ల ను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన రక్తప్రసరణకు దోహదపడుతుందని వివరిస్తున్నారు.

# రోజూ నాలుగు తులసి ఆకులు తింటే- బీపీ, కొలెస్ట్రాల్, జీర్ణ సమస్యలకు చెక్...!!

తులసి. ఈ మొక్క ఆధ్యాత్మికతలో ఎంతో పవిత్రమైనది. తులసిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు, యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్ గుణాలు కలిగి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి . రోజూ ఉదయం పరగడుపున 5 నుండి 7 తులసి ఆకులు నమలడం వల్ల శరీరానికి అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయి. రక్తపోటు.. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచటంలో సహాకరిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.



తులసి ఆకు లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి రక్తపోటు స్థాయిలను మరియు కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రణలో ఉంచుతాయి. క్యాన్సర్, ఊబకాయం, గుండె సమస్యల పరిష్కారంతో తులసి ప్రభావం చూపుతుంది. తులసి ఆకులు క్యాన్సర్ కారక కణాలు.. హెచ్ఐవి కణాల పెరుగుదలను అరికట్టడంలో కూడా సహాయపడతాయి. రక్తాన్ని శుద్ధి చేసి, తద్వారా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తులసి టీ తాగడం వల్ల శరీరం నుండి విషపదార్థాలను బయటకు పంపించి, జీర్ణవ్యవస్థను శుభ్రపరచడం ద్వారా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపర చడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఎవరైనా తులసి నీటిని క్రమం తప్పకుండా తాగితే, వారు అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందుతారు. రక్తపోటు- ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడు తుంది. రక్తపోటుతో బాధపడేవారు ప్రతిరోజూ కొన్ని తులసి ఆకులను తినడానికి లేదా మార్కెట్లో సులభంగా లభించే తులసి టీని తాగడానికి ఇష్టపడవచ్చు.



## రోజూ తీసుకోవటంతో ఆరోగ్య ప్రయోజనాలు

ఒత్తిడి వల్ల కలిగే అల్సర్ల ప్రభావాలను ఎదుర్కోవడంలో తులసి ఆకులు అద్భుతంగా పని చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచటంలో తులసి మేలు చేస్తుంది. ప్రతిరోజూ ఉదయం కొన్ని తులసి ఆకులను నమలడం లేదా గోరువెచ్చని నీటితో తులసి ఆకులను క్రమం తప్పకుండా తాగడం మంచిది. మూత్రపిండాల్లో రాళ్ళు, మరియు గౌట్ సమస్యను నివారించడంలో ప్రభావ వంతంగా పని చేస్తుందని చెబుతున్నారు. తులసి ఆకులలోని మూత్రవిసర్జన గుణాలు, ఆర్థరైటిస్ మరియు గౌట్ సమస్యలను నయం చేయడానికి వాటిని సమర్థవంతమైన సహజ ఔషధంగా చేస్తాయి. ఇలా తులసి ద్వారా ఎన్నో రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.

# లియోనెల్ మెస్సి సరికొత్త చరిత్ర

క్రీడలు

ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో అర్జెంటీనా దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సి సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ చరిత్రలో వరుసగా ఏడు మ్యాచ్‌ల్లో గోల్స్ సాధించిన తొలి ఆటగాడిగా ఆవిర్భవించాడు. ఓ నూతన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ వరల్డ్ కప్ లో భాగంగా జోర్డాన్‌తో జరిగిన గ్రూప్–జే మ్యాచ్‌లో ఈ అర్జెంటీనా కెప్టెన్ ఈ అద్భుతమైన మైలురాయిని అందుకున్నాడు. క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. డల్లాస్ వేదికగా అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన ఈ మ్యాచ్‌లో అర్జెంటీనా ఘన విజయాన్ని నమోదు చేసింది. 3–1 గోల్స్ తేడాతో జోర్డాన్ మట్టికరిపించింది. అర్జెంటీనా స్టార్ స్ట్రైకర్ మెస్సితో పాటు మిడ్‌ఫీల్డర్ జియోవాని లో సెల్సో, స్టార్ ఆటగాడు లౌటారో మార్టినెజ్ అద్భుతమైన గోల్స్‌తో జట్టును గెలిపించారు. జోర్డాన్ తరఫున మూసా అల్తామరి ఏకైక గోల్ చేసి కొంతవరకు పోరాటపటిమను ప్రదర్శించాడు.




మ్యాచ్ ఆరంభమైన మొదటి నిమిషం నుంచే అర్జెంటీనా ఆటగాళ్లు మైదానంలో పూర్తి పట్టు సాధించారు. విరామం లేకుండా ప్రత్యర్థి డిఫెన్స్ ను ఛేదించేందుకు పక్కా వ్యూహాలతో దాడులు చేశారు. ఈ క్రమంలో మ్యాచ్ 19వ నిమిషంలో జియోవాని లో సెల్సో అద్భుతమైన కిక్‌తో గోల్ చేసి అర్జెంటీనాకు తొలి ఆధిక్యాన్ని అందించాడు. ఈ ఉత్సాహంతో అర్జెంటీనా ఆటగాళ్ళు తమ దూకుడును మరింత పెంచారు. ఫలితంగా మ్యాచ్ 31వ నిమిషంలో లౌటారో మార్టినెజ్ మరో అద్భుత గోల్ సాధించి జట్టుకు 2–0 ఆధిక్యాన్ని కట్టబెట్టాడు. జోర్డాన్ గట్టి ప్రతిఘటన.. చివర్లో మెస్సి మాయాజాలం తొలి అర్ధభాగంలో రెండు గోల్స్ వెనుకబడిన జోర్డాన్ జట్టు ద్వితీయార్థంలో కోలుకునేందుకు తీవ్రంగా శ్రమించింది. జోర్డాన్ మిడ్‌ఫీల్డర్లు వ్యూహాత్మకంగా ఆడుతూ అర్జెంటీనా డిఫెండర్లపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. వారి శ్రమకు ఫలితంగా మ్యాచ్ 55వ నిమిషంలో జోర్డాన్ ప్రధాన ప్లేయర్ మూసా అల్తామరి అర్జెంటీనా రక్షణ వలయాన్ని ఛేదిస్తూ గోల్ కొట్టాడు. దీనితో మ్యాచ్ 2–1గా మారి మరింత ఉత్కంఠగా మారింది.


జోర్డాన్ సంబరాలు ఎక్కువసేపు సాగలేదు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సి 80వ నిమిషంలో తన అమోఘమైన నైపుణ్యంతో మూడో గోల్ చేసి జట్టు విజయాన్ని ఖరారు చేశాడు. ఈ మ్యాచ్‌లో బంతి నియంత్రణ పరంగా అర్జెంటీనా 70 శాతం ఆధిపత్యం చెలాయించింది. జోర్డాన్ ఆటగాళ్ళు 30 శాతం మాత్రమే బంతిని తమ ఆధీనంలో ఉంచుకోగలిగారు. జోర్డాన్ డిఫెన్స్‌లో నిలకడ లేకపోవడాన్ని స్పష్టంగా వాడుకున్న అర్జెంటీనా వరుసగా ప్రత్యర్థి గోల్ బాక్స్‌పై విరుచుకుపడింది. అర్జెంటీనా పూర్తి స్థాయి ఆధిపత్యం ప్రస్ఫుటంగా కనిపించింది. ఈ మ్యాచ్‌లో అర్జెంటీనా మొత్తం 13 సార్లు గోల్స్ కోసం ప్రయత్నించగా, అందులో అయిదు షాట్లు లక్ష్యం వైపు దూసుకెళ్లాయి. జోర్డాన్ అయిదుసార్లు మాత్రమే ఈ పని చేయగలిగింది. తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న జోర్డాన్ డిఫెండర్లు మ్యాచ్ పొడవునా ఒత్తిడికి గురయ్యారు. ఎక్కువ ఫౌల్స్ చేయడమే కాకుండా ముగ్గురు ఆటగాళ్ళు ఎల్లో కార్డులను ఎదుర్కొన్నారు. అర్జెంటీనా ఎలాంటి ఎల్లో కార్డ్స్ లేకుండా మ్యాచ్ పూర్తి చేయడం విశేషం.

# హీరోలు ఆ పాత్ర చేస్తే మూవీ ఖచ్చితంగా సూపర్ హిట్టే!

సినిమా

సాధారణంగా సినిమాల్లో హీరోలు పోలీస్, సైనికుడు, డాక్టర్, గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు వంటి ఎన్నో పాత్రల్లో కనిపిస్తుంటారు. అయితే ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకునే పాత్రల్లో కాంట్రాక్ట్ కిల్లర్ (కిరాయి హంతకుడు) పాత్ర ఒకటి. చట్టానికి అతీతంగా జీవిస్తూ, డబ్బు కోసం హత్యలు చేసే పాత్రలు తెరపై ఎంతో ఇంటెన్స్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తాయి. అందుకే ఈ తరహా పాత్రలు ప్రేక్షకులకు ప్రత్యేకమైన థ్రిల్‌ను అందిస్తాయి. టాలీవుడ్‌లోనూ పలువురు స్టార్ హీరోలు కాంట్రాక్ట్ కిల్లర్స్‌గా నటించి తమ నటనతో ప్రేక్షకులను మెప్పించారు. కాంట్రాక్ట్ కిల్లర్ పాత్రల్లో హీరోలు పూర్తిగా భిన్నమైన షేడ్స్‌లో కనిపిస్తారు. గ్రే క్యారెక్టర్లు, ఇంటెన్స్ ఎమోషన్స్, స్టైలిష్ యాక్షన్, సస్పెన్స్‌తో కూడిన ఈ పాత్రలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తాయి. ముఖ్యంగా మహేష్ బాబు, నాగార్జున వంటి అగ్ర హీరోలు ఈ తరహా పాత్రల్లో తమదైన ముద్ర వేశారు. ఈ పాత్రలు వారి కెరీర్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. బాక్సాఫీస్ ఫలితాలు ఎలా ఉన్నా, ఈ సినిమాల్లో వారి నటన మాత్రం అభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. అంతం’లో నాగార్జున.. అంతం సినిమాలో అక్కినేని నాగార్జున పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో నాగార్జున ఓ కాంట్రాక్ట్ కిల్లర్‌గా నటించారు. చీకటి ప్రపంచంలో జీవించే వ్యక్తి ప్రేమలో పడితే అతని జీవితంలో జరిగే పరిణామాలే కథకు ప్రధానాంశం. నాగార్జున నటన, స్టైలిష్ మేకోవర్‌కు ప్రశంసలు లభించినప్పటికీ, ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే తర్వాత కాలంలో ఈ మూవీకి కల్ట్ ఫాలోయింగ్ ఏర్పడింది.




‘అతడు’లో మహేష్ బాబు.. అతడు చిత్రంలో మహేష్ బాబు పోషించిన ‘నందు’ పాత్ర టాలీవుడ్‌లో అత్యంత గుర్తుండిపోయే కాంట్రాక్ట్ కిల్లర్ పాత్రల్లో ఒకటి. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించిన ఈ చిత్రంలో నందు అనే ప్రొఫెషనల్ హంతకుడు ఒక రాజకీయ నాయకుడి హత్య కేసులో ఇరుక్కుని, తన జీవితాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితి ఎదుర్కొంటాడు. ఈ సినిమాలో మహేష్ బాబు స్టైలిష్ స్క్రీన్ ప్రెజెన్స్, వన్ లైన్ డైలాగ్స్, ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. థియేటర్లలో ఆశించిన స్థాయి విజయం సాధించకపోయినా, టెలివిజన్ ప్రసారాల ద్వారా ఈ చిత్రం కల్ట్ క్లాసిక్‌గా మారిపోయింది.

# నాగబంధం' విజువల్స్ తోనే చంపేశారు భయ్యా.. బాహుబలి, కాంతార, కల్కి అవుట్..!

కళ్లు చెదిరే విజువల్స్, అద్భుతమైన గ్రాండియర్‌తో 3 నిమిషాల 27 సెకన్లు అంతా అయోమయం ఈ ట్రైలర్ గురించి చెప్పాలంటే మాటలు రావడం లేదు.. భారీ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం నాగబంధం ట్రైలర్ కొద్దిసేపటి క్రితమే రిలీజ్ అయింది. ట్రైలర్ ఓ కొత్త నరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఇలాంటి సినిమా తెలుగులోనే కాదు పాన్ ఇండియాలోనూ న భూతో.. న భవిష్యతి అన్న రేంజ్ లో ట్రైలర్ ఉంది. చూస్తుంటే విజువల్స్ కే ప్రేక్షకులు ఈ సినిమాను రెండు మూడు సార్లు చూసేలా ఉంది. ఇక కథ కరెక్ట్ గా సెట్ అయితే మాత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనమే అయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ చూస్తూంటే.. 'నాగబంధం' సినిమా మొత్తం బ్రహ్మకమలం అనే పుష్పం చూట్టూ తిరుగుతుంది. అనంత పద్మనాభస్వామి ఆలయంలోని ఆ బ్రహ్మ కమలం కోసం జరిగే పోరు నాగబంధం సినిమా అని స్పష్టం అవుతోంది. ట్రైలర్ స్టార్టింగ్ లోనే బ్రహ్మ కమలం కోసం భారీగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.. అది మామూలు పుష్పం కాదని.. బ్రహ్మ కమలం అని పాత్రలు చెబుతున్నాయి. ఆ కమలానికి ఓ భారీ సర్పం కాపలాగా ఉందని తెలుస్తోంది. ఆ బ్రహ్మ కమలం నాతో ఉంటే ఏ శక్తి నన్ను ఆపలేదు అని రాక్షసులు కోరుకుంటున్నారు. ఇదే క్రమంలో ఎంత కష్టమైనా బ్రహ్మ కమలాన్ని నేను తీసుకొస్తాను అని హీరో విరాట్ కర్ణ చెప్పిన డైలాగ్ తో స్టోరీ మరో రేంజ్ కు వెళ్తుందని అర్థం అవుతోంది. అధర్మం మితిమీరినప్పుడు ధర్మ రక్షణ కోసం భగవంతుడు అవతారం దాలుస్తాడు అని పురోహితుడు చెప్పగానే పరమ శివుడే.. నాగ సాధువుగా మారి ఆలయ రక్షణ కోసం రావడం గూస్ బంప్స్ తెప్పిస్తోంది. నాగ సాదువులు.. నాగబంధం వేసిన ఆలయానికి రక్షకులు అన్న డైలాగ్ కీలకంగా మారింది. చివరగా పెద్ద పెద్ద నాగు పాములు విజువల్ వండర్ గా కనిపిస్తున్నాయి. చూస్తుంటే మూవీ బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది.




ఇక ఈ మూవీలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. అభిషేక్ నామా దర్శకత్వం వహించిన ఈ విజువల్ వండర్, ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో జులై 3వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్, అభే సంగీతం అందిస్తున్నారు. ఇక జూన్ 28న హైదరాబాద్ లో గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఏర్పాటుకు ప్లాన్ చేస్తున్నారు. అలాగే జులై 2న స్పెషల్ ప్రీమియర్ షో నిర్వహించనున్నారు. ఇక ఈ మూవీ నైజాం థియేట్రికల్ రైట్స్‌ను దిల్ రాజు సొంతం చేసుకున్నారు.

# మహబూబ్‌నగర్ భవిష్యత్తు కోసమే రాజకీయాలు చేస్తా

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**- ట్రిపుల్ ఐటీలో 65% స్థానిక విద్యార్థులు - మహబూబ్ నగర్‌కు గర్వకారణం**

**- ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో రికార్డు - 100% నగరంలో, 94% జిల్లాలో**

**- విద్యా విప్లవం వైపు మహబూబ్ నగర్ - శతశాతం లక్ష్యంతో ముందుకు**

**- బాసర కంటే మహబూబ్ నగర్ ఐఐఐటీ కటాఫ్ ఎక్కువ**



మహబూబ్‌నగర్, జనసమయం ప్రతినిధి: రాజకీయాల కోసం రాజకీయాల్లోకి తాను రాలేదని, కేవలం భవిష్యత్తు మహబూబ్ నగర్ కోసమే రాజకీయాలకు వచ్చానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటీ కాలేజీ లో 65శాతం మన ఉమ్మడి మహబూబ్ నగర్ బిడ్డలే ప్రవేశాలు పొందారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం 600 కోట్లు మంజూరు చేయించుకొచ్చిన దానికంటే కూడా ఇది తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించిందన్నారు. గత ఏడాది చాలా తక్కువ మంది ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఐఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందారని దానిని దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా మన మహబూబ్ నగర్ బిడ్డలే అధికంగా ఐఐఐటీ కళాశాలలో సీట్లు పొందాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా విద్యార్థులకు క్యూఆర్ కోడ్ తో తయారు చేయించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందించి, శతశాతం కార్యక్రమం ద్వారా సొంత నిధులతో నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా వాలంటీర్లను నియమించడం జరిగిందని, వారు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని ఆయన చెప్పారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు మన మహబూబ్ నగర్ విద్యార్థులు సాధించారని ఆయన చెప్పారు. ఈ విజయానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యా వాలంటీర్లు మరియు మేము చూపించిన ప్రత్యేక శ్రద్ధ కూడా ఒకటి అని ఆయన చెప్పారు. శతశాతం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన విద్యార్థులకు 45 రోజులపాటు ఐఐఐటీ లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అందుకు ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించి, 170 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని ఆయన చెప్పారు. ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో జిల్లా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు పొందేలా "శతశాతం" కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యజ్ఞంలా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితమని కొనియాడారు. ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి దరఖాస్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి సుమారు 33 వేల వరకు చేరిందని, గత ఏడాది 19720 మాత్రమే దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఇది జిల్లాలో విద్యాపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అలాగే డిగ్రీ కళాశాలలలో కూడా మంచి ఫలితాలు నమోదవుతున్నాయని, చాలా మంది యువత క్యాంపస్ సెలక్షన్ లలో ఉద్యోగాలు పొందుతున్నారు అని ఆయన చెప్పారు. గత సంవత్సరం వచ్చిన 3 ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి విద్యాసంవత్సరం పూర్తి కావడం జరిగిందని, అక్కడ 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో ప్రవేశాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు . మొత్తం విద్యా వ్యవస్థలో ఇది ఒక గొప్ప మార్పు కనిపిస్తుందని, ఈ మార్పుకు తమతో పాటు డిఇఓ నుంచి క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉపాధ్యాయుడి వరకు అందరి కృషి దాగి ఉందన్నారు ముఖ్యమంత్రి మార్గదర్శ కత్వంలో విద్యా రంగంలో పలు సంస్కరణలు అమలవుతూ, గ్రామీణ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, సిజే బెనహర్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కార్పొరేటర్ మజ్జీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నుంచి నలుగురికి, తెలంగాణ నుంచి ఏడుగురికి పద్మ అవార్డులు



కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఐదుగురిని పద్మ విభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఐదుగురిని పద్మ విభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. మొత్తంగా 131 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి 11మందిని పద్మ పురస్కారాలు వరించాయి. ఏపీ నుంచి నలుగురు, తెలంగాణ నుంచి ఏడుగురు పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.



**ఏపీ నుంచి పద్మశ్రీ అవార్డును అందుకున్నవారు**

1. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ – కళారంగం
2. గరిమెల్ల బాలకృష్ణ ప్రసాద్(మరణానంతరం)–కళారంగం
3. మాగంటి మురళీ మోహన్ – కళారంగం
4. వెంపటి కుటుంబ శాస్త్రి – సాహిత్యం,విద్య

**తెలంగాణ నుంచి పద్మశ్రీ అవార్డును అందుకున్నవారు**

1. గడ్డమానుగు చంద్రమౌళి– శాస్త్ర&సాంకేతికం
2. దీపికా రెడ్డి – కళారంగం
3. గుడూరు వెంకట్రావు– వైద్యం
4. కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్ శాస్త్ర&సాంకేతికం
5. కుమారస్వామి తంగరాజ్– శాస్త్ర & సాంకేతికం
6. విజయ్ ఆనంద్ రెడ్డి – వైద్యం
7. మామిడి రామారెడ్డి (మరణానంతరం)–పశుపోషణ



Editor, Publisher & Owner, & Place of Publication: V. YADAMMA H.No. C154,Parvathapur Village,Ghanapur Mandal Wanaparthy Dist.Telangana - 509380, email : janasamayam@gmail.com, Cell : 9381205266,8977022449
Printed at : Mythri Art Printers, Shop No. 10, Dcc Bank Complex, Mahabubnagar,Telangana-509001.
Office : H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037 www.janasamayam.com